RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 33 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి బుధవారం 11-03-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## దేశీయంగా 10 శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు




- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ
- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష

వార్త.. 2 లో

# 13న పీఎం కిసాన్ నిధులు విడుదల

## అసోం వేదికగా ప్రధాని పంపిణీ





**న్యూఢిల్లీ, మార్చి10 :** దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కాను న్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువా హటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్న తాధికారి ఒకరు వెల్లడిం చారు. పీఎం-కిసాన్ పథ కాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత తరువాయి 2లో..

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట



- ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు

రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా -తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి

రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం -ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు

కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

వార్త.. 2 లో

# తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

- క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు
- వివిధ సంస్థలకు భూ కేటాయింపులు
- సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు



**అమరావతి, మార్చి 10 (నేటి మనదేశమ్) :** తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతి తరువాయి 2లో..

## కల్తీ నెయ్యి ఘటనపై ఏకసభ్య కమిషన్ విచారణ



**తిరుమల, మార్చి 10 (నేటి మనదేశమ్) :** లడ్డూ తయారీలో కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి పద్మావతి అతిథిగృహంలో ఏకసభ్య కమిషన్ విచారణ చేపట్టింది. కమిషన్ ఛైర్మన్ దినేశ్ కుమార్ దస్త్రాలను పరిశీలించారు. తితిదే కొనుగోళ్ల విభాగం నుంచి పలు దస్త్రాలను అధికారులు కమిషన్‌కు అందజేశారు.

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

- ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ
- మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**అమరావతి, మార్చి 10 (నేటి మనదేశమ్) :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్య క్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడు కలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహిం చాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళ లకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, తరువాయి 2లో..

# ఏపీలో పెరుగుతున్న ఎండల తీవ్రత



- ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం
- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

**అమరావతి, మార్చి 10 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్క రించారు. అధికారులందరూ ఈ ఎ÷-లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయల సీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పని చేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి తరువాయి 2లో..

## నీటి భద్రత కోసం సమగ్ర ప్రణాళికలు అవసరం

వాటర్ సెక్టార్‌పై క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ప్లానింగ్ వర్క్‌షాప్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, మార్చి 10 :** వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, వాతావరణ మార్పుల నేప థ్యంలో నగరాలు ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సవాళ్లలో నీటి భద్రత ఒకటని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. గ్రేటర్ విశాఖ తరువాయి 2లో..



# బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి
- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగిం చలేదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్




**కోల్‌కతా, మార్చి10 :** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో తరువాయి 2లో..

## గ్యాస్ సిలిండర్లకు కొరత



- హోటల్ పరిశ్రమకు గ్యాస్ అలభ్యత
- ఇప్పటికే మూతపడ్డ 20శాతం హోటళ్లు
- గ్యాస్ దొరకకపోతే మూసివేత తప్పదన్న యాజమాన్యాలు

వార్త.. 2 లో

మొదటిపేజీ తరువాయి...

## దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

**న్యూఢిల్లీ, మార్చి10 :** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసు కుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగ దారు లకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో

పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసు కునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడు తాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి.

మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శు ద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రిం చడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

న్యూఢిల్లీ,మార్చి10(ఆర్ఎన్ఎ): ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.ఁ÷శివ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అను సంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించా లన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠా పురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయిం చామని.. వాతావరణ పరిస్థితులు ప్రతి కూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణన లోకి తీసుకుని..

అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# 15న వర్కింగ్ జర్నలిస్టుల ఉగాది సంబరాలు

**- పంచాంగ శ్రవణం, కవిసమ్మేళనం - ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు - విందుభోజనం.. మహిళలకు చీరలు పంపిణీ**




**విశాఖపట్నం, మార్చి 10 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ , ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఈనెల 15న (ఆదివారం)వర్కింగ్ జర్నలిస్టుల ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావులు తెలిపారు. ఉగాది పర్వదినం నేపథ్యంలో మంగళవారం అక్కయపాలెం ప్రాంతంలోని ఒక ప్రయివేటు హోటల్ లో ప్రత్యేక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 15న ఉదయం 9 గంటల నుంచి పూర్ణామార్కెట్ సమీపంలో ఉన్న క్రాంతి ధియేటర్ లో ఉగాది సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. అల్పాహారం నుంచి మధ్యాహ్నం విందు భోజనం వరకు ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కవిసమ్మేళనం, పంచాంగశ్రవణం, పంచాంగాల పంపిణీతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా చీరలు పంపిణీ చేస్తామన్నారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పంచాంగ శ్రవణం నిర్వహించిన పండితులతో పాటు అతిధులను ఘనంగా సత్కరించనున్నట్లు వీరు వివరించారు. కావున వర్కింగ్ జర్నలిస్టులంతా ఈ ఉగాది సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వీరు కోరారు.ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ లు డి .రవికుమార్, పితాని ప్రసాద్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్,రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ రాంబాబు,నగేష్ బ్రాడ్ కాస్ట్ అధ్యక్షుడు ఇరొతి ఈశ్వరరావు కార్యదర్శి మాధవ్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ జగన్మోహన్,కార్యదర్శి బొబ్బర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కె వి శర్మ, మధురవాడ ఆనంద్, రాజశేఖర్, కిషోర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

**తరువాయి... :** చ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చిం చారు. వివిధ సమావేశాలు, కార్య క్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో పెరుగుతున్న ఎండల తీవ్రత




ప్రచారం చేయాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికు లపై ప్రత్యేక దృష్టి సారించాలని హోం మంత్రి తెలిపారు. నిరంత రాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక

**తరువాయి... :** ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్ల వంటి జన సమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచి నీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

## ఈ నెల 16 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం



**భీమునిపట్నం, మార్చి 10 నేటి మనదేశమ్ :** ఈనెల 16 నుంచి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 1 వరకు జరుగనున్నట్లు ఎంఈఓ -1 ఎం. శివరాణి తెలిపారు. 16 వ తేదీన తెలుగు, 18 న హిందీ, 21 న ఇంగ్లీషు, 23 న గణితం, 25 న భౌతిక శాస్త్రం, 28 న రసాయనక శాస్త్రం, 30 న సాంఘిక శాస్త్రం పరీక్షలు జరగ నున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలల నుంచి 1123 మంది విద్యార్థులు ,ప్రైవేట్ పాఠశాలల నుంచి 1963 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు. కాగా వీరు 14 సెంటర్ లలో పరీక్షలు రాయనున్నారనీ తెలిపారు. చిట్టి వలస లో ఉన్న శారదా పబ్లిక్ స్కూల్,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, డా. బి. ఆర్. అంబేద్కర్ ఉన్నత పాఠశాల, రాజుల తాళ్ళవలస లో ఉన్న తిరుమల ఇంగ్లీషు మీడియం హైస్కూల్ -ఎ , తిరుమల ఇంగ్లీషు మీడియం హైస్కూల్ -బి, సంగివలస శశి ఇంగ్లీషు మీడియం స్కూల్ , భీమునిపట్నం లో సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పిఎన్ ఎం హై స్కూల్, ప్రకృతి స్కూల్ ,భీమునిపట్నం 18 వ వార్డు ఎంపిఎల్ హైస్కూల్,మంగమారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలు పరీక్షా కేంద్రాలు అనీ చెప్పారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలు లో విద్యార్థులుకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా పరీక్షల కు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి తడబాటు లేకుండా పరీక్షలు రాయాలని, వచ్చిన సమాధానాలు ముందు రాసి తర్వాత మిగిలినసమాధానాలు పూర్తి చేయాలని ఆమె అన్నారు.

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం



**జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు**

**న్యూఢిల్లీ, మార్చి10 :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవి శ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్ సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించ నున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-25-26-WC-47, తేదీ. 25.02.2026

పని పేరు: (1) ఎలక్ట్రిక్ లోకో షెడ్ /విశాఖపట్నం వద్ద కాలం చెల్లిన ప్యానల్స్, లోకేషన్ బాక్సులు, పాడయిన UG కేబులింగ్ అప్ గ్రేడేషన్/రీప్లేసుమెంట్, షెడ్ లైటింగ్ మెరుగుపెరచుట మరియు అనుబంధ పనులు. (2) డీజిల్ లోకో షెడ్ & NCC/విశాఖపట్నం వద్ద కాలం చెల్లిన ప్యానల్స్, లోకేషన్ బాక్సులు, పాడయిన UG కేబులింగ్ అప్ గ్రేడేషన్/రీప్లేసుమెంట్, షెడ్ లైటింగ్ మెరుగుపరచుట మరియు అనుబంధ పనులు.

టెండరు విలువ: ₹ 2,36,37,162.84, బిడ్ సెక్యూరిటీ: ₹ 2,68,200/-, పని పూర్తి చేయు కాలం: 240 రోజులు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 31.03.2026న 1330 గంటలు.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 31.03.2026న 1600 గంటలు

టెండరు డాక్యుమెంట్లు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in

ఏదైనా జారీ చేసిన సవరణ కొరకు టెండరుదారులు వెబ్‌సైట్ గమనించగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-1211/Q/25-26


## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రి యలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు.

## గ్యాస్ సిలిండర్లకు కొరత

**న్యూఢిల్లీ, మార్చి 10 :** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా ఎల్పీజీ కొరత ఏర్పడింది. గ్యాస్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో పాటు డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధర పెరిగింది. డొమస్టిక్ సిలిండర్లపై 60 రూపా యలు.. కమర్షియల్ సిలిండర్లపై 115 రూపా యలు పెరిగింది. అంతేకాదు.. వాణిజ్య, పారి శ్రామిక వినియోగదారులకు ఎల్పీజీ సరఫరా నిలిచిపోయింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవటంతో బెంగళూరు, చెన్నై, ముంబైలలోని హోటళ్లు, రెస్టారెంట్లపై తీవ్ర ప్రభా వం పడింది. ఈ నగరాల్లోని దాదాపు 20 శాతం హోటళ్లు మూతపడ్డాయి.


**VASTU HOUSING FINANCE**

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రీ (వెస్ట్), ముంబై – 400015, మహారాష్ట్ర. సీఐఎన్ నం.: U65922MH2005PLC272501

**స్థిరాస్తుల విక్రయ ప్రకటన**

భద్రపరచిన ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం, అలాగే భద్రతా హక్కుల అమలు చట్టం, 2002 (SARFAESI ACT, 2002) ప్రకారం మరియు భద్రతా హక్కుల (అమలు) నియమాలు, 2002 లోని రూల్ 8(6) అనుకరణకు అనుసరించి ఈ ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడుచున్నది. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీత / తాకట్టు దారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా, క్రింద వివరించబడిన స్థిరాస్తులను భద్రపరచిన అప్పుదాత అయిన వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కు తాకట్టు పెట్టబడినవి. వీటి పై సంకేతాత్మక స్వాధీనం (SYMBOLIC POSSESSION) ను వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వీకరించినారు (ఇకపై "వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్"గా సూచించబడును). పై భద్రపరచిన ఆస్తులు "ఎక్కడ ఉన్నట్లయితే అక్కడే", "ఏ స్థితిలో ఉన్నాయో ఆ స్థితిలోనే", మరియు "ఏమైతే ఉందో అదే విధంగా" అనే నిబంధనల ఆధారంగా ఈ-వేలం ద్వారా విక్రయించబడును. ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రజలు ఈవేలం ప్రక్రియను HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET వెబ్ సైట్ ద్వారా నిర్వహించబడును.

| క్రమ సంఖ్య | ఖాతా నంబర్ మరియు ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత, తాకట్టు దారుల పేర్లు | 13 (2) సెక్షను క్రింద డిమాండు నోటీసు ఇచ్చిన తేదీ, బాకీ డబ్బు మరియు సంకేతాత్మక తేదీ స్వాధనం చేసుకున్న తేదీ | ఆస్తి/ఆస్తుల వివరాలు | రిజర్వ్ ధర భద్రతా డిపాజిట్ (రూ.) | ఇ-వేలం తేదీ మరియు సమయం, EMD సమర్పణ చివరి తేదీ, తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | HL0000000172693 LP0000000183712 దంగేటి నాగేశ్వరరావు (రుణగ్రహీత), దంగేటి వరలక్ష్మి (సహ రుణగ్రహీత), దంగేటి రాకేష్ (గ్యారంటర్) | డిమాండ్ నోటీస్ తేదీ: 13/8/2025 మొత్తం: రూ. 1902428/- & 2112663/- 11/8/2025 నాటికి + వడ్డీ, ఖర్చులు మొదలైనవి మరియు 27/12/2025 | స్థలం అన్ని ఆ మరియు ఆర్‌సీసీ విస్తీర్ణం 257.5 చదరపు గజాలు లేదా 213.72 చదరపు మీటర్లు, పాత తలుపు నెం. 7-95, కొత్త తలుపు నెం. 12-64, అసెస్‌మెంట్ నెం. 2050, సర్వే నెం. 322/1, దుర్గాడ గ్రామం, గొల్లాప్రోలు మండలం, కాకినాడలోని, పీఠాపురం సంయుక్త ఉపజిల్లా రిజిస్ట్రేషన్ పరిధి. | రూ.5049087/- రూ. 504909/- | 11/04/2026 సమయం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, 10/04/2026 సాయంత్రం 5:00 వరకు., 26/03/2026 |

1. ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET వెబ్ సైట్‌ను సందర్శించవలెను . వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు M/S ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (వేలం)ని సంప్రదించవచ్చు; చిరునామా: ప్రధాన కార్యాలయం: B-705, వాల్ స్ట్రీట్ II, ఒరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ దగ్గరకాలేజ్, ఎల్లిస్ బ్రిడ్జి, అహ్మదాబాద్ - 380 006 గుజరాత్ (భారతదేశం). సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ రామ్ శర్మ కాంటాక్ట్ నంబర్: 8000023297/9265562818/9265562821/079-68136842/6869. ఈమెయిల్ ఐడి: RAMPRASAD@AUCTIONTIGER.NET, SUPPORT@AUCTIONTIGER.NET
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఇ-వేలంలో పాల్గొనడానికి HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి: రాజు రెడ్డి నీలపల్లి కాంటాక్ట్ నెం. 9949600034

**ఇది భద్రతా ఆసక్తి (అమలు) నియమాలు, 2002 యొక్క నియమం 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు కూడా.**

తేదీ : 11.03.2026 స్థలం: పీఠాపురం

అధీకృత అధికారి, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## యువ క్రికెటర్లకు ప్రేరణ!

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷--÷--గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలను కుంటు న్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించు కోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్ధ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ధీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటు దేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

## అల్లూరి జిల్లా గిరిజన ప్రాంత సమస్యలు, జీసీసీ అభివృద్ధిపై మంత్రి నారా లోకేష్‌ను కలిసిన

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అనంతగిరి, మార్చి 10 (నేటి మన దేశమ్) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిరిజన సంక్షేమం మరియు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబును రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అమరా వతి ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలు, గిరిజన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గిరిజన మహిళా సంఘాల అభివృద్ధి, అలాగే గిరిజన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించే విషయాలపై మంత్రివర్యులతో విస్తృతంగా చర్చించారు. జీసీసీ ద్వారా గిరిజనులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, జీసీసీ కార్యకలాపాలను మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని మంత్రి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మంత్రివర్యులను కోరినట్లు తెలిపారు.



**భీమునిపట్నం మార్చి 10 నేటి మనదేశమ్ :** రెండవ వార్డు సంగివలస గ్రామంలో వెలసిన పోలమాంబ, ముత్యమాంబ, మరిడిమాంబ అమ్మ వార్లను దర్శించుకొనుటకు విచ్చేసిన వార్డు కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మీనాయుడు ఆలయానికి విచ్చేసిన వారికి అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ,వార్డు అభివృద్ధి నిరంతరం కొనసాగాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ వారి సేవా దృక్పథం...



**విశాఖపట్నం మార్చి 10 నేటి మనదేశమ్ :** వన్‌టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద అనాధ ఆశ్రమంలో, వన్ టౌన్‌మా. వెంకట్రావు, తల్లి పోలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదానాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో గల వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు, అనంతరం ఆశ్రమ వాసుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, వృద్ధుల అందరిని తల్లి తండ్రుల వల్లే సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుర్ జీవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారం అందజేత

**విశాఖపట్నం మార్చి 10 నేటి మనదేశమ్ :** ఆయుర్ జీవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహారాణిపేట ఆఫీస్ నందు 30 మంది తల్లి తండ్రి సహాయం లేని పిల్లలకు పిల్లలకు వెయ్యి రూపాయలు ఖరీదు చేసిన పౌష్టికాహారాన్ని అందించాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ నుండి డి సి పి ఓ హరికృష్ణ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ పిఓ చంద్రశేఖర్ ఇచ్చేశారు. ఈ కార్యక్రమానికి న్యూట్రిషన్ కి సహాయం చేసిన దాతలు కూడా పాల్గొన్నారు. దాతలు శ్రీనివాస్ జాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సహాయాన్ని అందించారు .ముందుగా డీసీపీఓ హరికృష్ణ మాట్లాడుతూ ఆయుర్ జీవ ఫౌండేషన్ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు , దాతల్ని వెతికి పిల్లలకు న్యూట్రిషన్ అందిస్తున్నందుకు ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ సుబ్బలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. మరియు పిల్లలకు ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ నుండి అనేక సహాయ సహకారాలు పిల్లల కోసము అందించబ డుతున్న విషయాల్ని వివరించారు. ముఖ్యంగా ప్రమాదాలకు గురవు తున్నప్పుడు 1098 కి సహాయం కోసము ఫోన్ చెయ్యండి అని పిల్లలకు వివరించారు. మరియు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకో కూడ దని, అనేక వసతిగృహాలు గవర్నమెంట్ నుండి ఉచితంగా చదువు ఆహారము షెల్టరు కల్పిస్తు న్నామని వాటన్నింటినీ తల్లిదండ్రులు లేని పిల్లలు వినియోగించుకుంటే బాగుంటుందని దానికి మేము సహకారం చేస్తామని భరోసా ఇచ్చారు. పీవో చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఈ యొక్క న్యూట్రిషన్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయుర్ జీవా ఫౌండేషన్ ఫౌండర్ ఎస్ సుబ్బలక్ష్మి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరపాలని కోరుకున్నారు. పిల్లలందరూ ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్తూ, ఈరోజు ఒకరి సహాయంతో అందుతున్న ఈ పౌష్టికాహారాన్ని మీరు అందుకుంటున్నారు. మీరు కూడా మరొకరికి సహాయం చేసే గుణాన్ని పొంది అందరికీ సహాయం చేసే విధంగా మీరు ఎదగాలని కోరుకుంటున్న మన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన దాతలు కూడా ఈ ఆయుర్ జీవ ఫౌండేషన్ ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షు రాలు ఎస్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ఎదుగు దలకు ఈ పౌష్టికాహారము ఎంతో అవసరమని, దాంతోపాటు ఆటలు ఆడుకోవాలని. ఫోన్ వాడి సమయాన్ని వృథా చేసుకోకుండా చదువు పైన శ్రద్ధ పెట్టుకోవాలి అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో...

బాలల చట్టాల కోసం, ఆడుకోవడం వల్ల కూడా ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలి అనే పోస్టర్స్ ని కూడా డి సి పి ఓ హరికృష్ణ పీవో చంద్రశేఖర్ చేతుల మీదుగా పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో....

ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్ సుబ్బలక్ష్మి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ నుండి డి సి పి ఓ హరికృష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ పి ఓ చంద్రశేఖర్, దాతలు కార్తీక్ వారి బృందం పాల్గొని ఎంతో ఘనంగా పూర్తి చేశారు.

## సింహాచలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన దేవస్థానం ఈవో జె వెంకటరావు



**సింహాచలం, మార్చి 10 (నేటి మనదేశమ్) :** శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం కొండపైన జరుగుతున్న వివిధ సివిల్ పనులను దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె. వెంకట్రావు మంగళవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పలు అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేశారు. లోవ తోట లో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డు పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. పీఏసీ (రాజా) బిల్డింగ్‌లోని టాయిలెట్స్ నిర్వహణ, నీటి సరఫరా మరియు పారిశుధ్యాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం శుభ్రత పాటించాలని ఆదేశించారు. ఉత్తర రాజగోపురం ఎదురుగా నిర్మించిన షెడ్డులో జరుగుతున్న గ్రానైట్ వర్క్ను ఇంజనీరింగ్ బృందంతో కలిసి ఇన్స్‌పెక్షన్ చేశారు. అన్నదానం భవనం లోని కుకింగ్ ఏరియా ఫ్లోరింగ్ పనులను, అలాగే కోల్డ్ స్టోరేజ్ వద్ద జరుగుతున్న పనులను ఈవో ప్రత్యేకంగా పరిశీలించారు. కొండపై ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పైభాగం (టాటీము) ను పరిశీలించి, అక్కడ చేపట్టాల్సిన తదుపరి చర్యలపై చర్చించారు.

ఈ పర్యవేక్షణలో ఈవో తో పాటు దేవస్థానం ఈఈ రాంబాబు, డిఈ రామరాజు తాతాజీ, ఏఈ రవి రాజు మరియు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులన్నీ పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఈవో అధికారులను ఆదేశించారు.

## శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న సిరమ్మ



**భీమునిపట్నం, మార్చి 10 (నేటి మన దేశమ్) :** భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మ వారి 145 వ వార్షికోత్సవ మహోత్సవం కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ,నెల్లిమర్ల నియోజకవర్గం వైస్సార్ సీపియువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి, పట్టు వస్త్రంలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆయుధాల వినియోగంపై జిల్లా ఎస్పీ హెచ్చరిక



**అనకాపల్లి, మార్చి 10 (నేటి మన దేశమ్) :** అనకాపల్లి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమంగా ఆయుధాలను కలిగి ఉన్నా, రవాణా చేసినా లేదా తయారు చేసినా వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ఆయుధాల చట్టం ప్రకారం, ప్రభుత్వ నిబంధనలకు లోబడి తగిన విచారణ తర్వాత మాత్రమే తుపాకులకు లైసెన్స్ జారీ చేయడం జరుగుతుంది. లైసెన్స్ లేకుండా ఆయుధాలను కలిగి ఉండటం తీవ్రమైన నేరం. కొంతమంది వేటగాళ్లు జీవనోపాధి పేరుతో నాటు తుపాకులను వాడుతుంటారు. అనుమతి లేని ఏ ఆయుధమైనా చట్టరిత్యా నేరమే. "జీవనో పాధి" అనే సాకుతో అక్రమ ఆయుధాలను కలిగి ఉంటే చట్టపరమైన చర్యల నుండి మినహాయింపు ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. లైసెన్స్ పొందిన ఆయుధాల పట్ల కూడా యజమానులు అత్యంత బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. లైసెన్స్ ఉన్న ఆయుధాలను ఇతరులకు ఇవ్వడం, గాలిలో కాల్పులు జరపడం లేదా భద్రతలో నిర్లక్ష్యం వహించడం వంటివి చేస్తే సదరు వ్యక్తుల లైసెన్స్‌లను రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాము. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా నాటు తుపాకుల తయారీ లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. "అక్రమ ఆయుధాల వల్ల అమాయకుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రజల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడబోము. చట్టవిరుద్ధంగా ఆయుధాలను కలిగి ఉన్న వారు వెంటనే వాటిని సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలి, లేనిపక్షంలో కఠినమైన చర్యలు తప్పదు."

తుహిన్ సిన్హా, ఐపీఎస్ (ఎస్పీ, అనకాపల్లి)

అక్రమ ఆయుధాల గురించి సమాచారం ఉన్నవారు డైల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించవచ్చు. సమాచారం అందించిన వారి పేర్లు, వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడ తాయి. యువత ఇటువంటి అక్రమ ఆయుధాల సంస్కృతికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని కోరడమైనది.

## నేడు రెరా చట్టంపై అవగాహన సదస్సు

**విజయనగరం, మార్చి 10 (నేటి మనదేశమ్) :** రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ఆధ్వర్యంలో రెరా చట్టం, 2016 నిబంధనలు, వాటి అమలు విధానం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ రెరా చైర్మన్ ఆరె శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం ఈ నెల 11వ తేది బుధవారం ఉదయం 10.00 గంటల నుండి విజయనగరం లోని హోటల్ ఎస్‌విఎన్ లేక్ ప్యాలస్ లో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన రియల్ ఎస్టేట్ రంగ ప్రమోటర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు గృహ కొనుగోలుదారుల కోసం ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సు ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రెరా చట్టం--2016లోని ముఖ్య నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు విధానం, సమయపాలన, ఆర్థిక పారదర్శకత, వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు తదితర అంశాలపై రెరా చైర్మన్ తో పాటు రెరా డైరెక్టర్ జివిజిఎస్ వరప్రసాద్, రెరా సభ్యులు పాల్గొని సమగ్రంగా వివరించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారా?!



ఒళ్లునొప్పులు బాధిస్తాయి. నొప్పులు తగ్గడానికి చాలామంది పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. ఈ కాలంలో నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడానికి కొన్ని చిట్కాలు పాటిస్తే వాటి నుంచి ఉపశమనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మరి ఆ చిట్కాలు ఏంటో తెలుసుకుందామా..!- కొద్దిగా అల్లం పేస్టుని ఓ గుడ్డలో కట్టి దాన్ని కొంచెంసేపు వేడినీటిలో మరిగించాలి. అది చల్లారిన తర్వాత నొప్పి ఉన్న భాగంలో ఈ అల్లం రసంతో మర్దనా చేసుకుంటే నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. %--% వేడి పాలలో పసుపు, దాల్చిన చెక్క వేసుకుని తాగినా.. నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో కాళ్లు, చేతులు, మెడ వంటి ఏ భాగాల్లో అయినా ఎక్కడైనా నొప్పిగా ఉంటే.. ఆ భాగంలో పసుపు పేస్టును రాయడం వల్ల కూడా నొప్పి తగ్గుతుంది. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. కొద్దిగా ఆవనూనెను తీసుకుని వేడిచేసి నొప్పి ఎక్కువగా ఉన్న భాగంలో మర్దనా చేస్తే ఫలితం ఉంటుంది.

## ఈ ఆహారంతో జీవితకాలం పొడిగించుకోవచ్చు



ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంపిక చేసుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పదేండ్ల పాటు పొడిగించుకోవచ్చని జర్నల్ నేచర్ ఫుడ్‌లో ప్రచురితమైన (%చీవష ఽ్‌బుఎ%) అధ్యయనం వెల్లడించింది. మెరుగైన జీవన శైలితో జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని యూకే బయోబ్యాంక్ డేటాను విశ్లేషించి ఈ అధ్యయనం ఆసక్తికర వివరాలను తెలిపింది. 40ల్లో ఉన్న వ్యక్తులు అనారోగ్యకర ఆహారాల నుంచి ఆరోగ్యకర ఆహారానికి మళ్లితే తమ జీవితకాలాన్ని పదేండ్లు పొడిగించుకోవచ్చని ఈ అధ్యయనం తెలిపింది.

## ఇది ఉంటే మేకప్ అవసరం లేదు. ఇంట్లోనే సెలూన్ లాంటి గ్లో



ఆరోగ్యవంతమైన మేని కాంతే అసలైన అందం. అందుకే చాలామంది మేకప్ ఇచ్చే మెరుపు కంటే .. సహజంగా వచ్చే గ్లోకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. చిత్రంలోని ఫేస్ రోలర్.. అలాంటి సౌందర్య సంరక్షణతో పాటు కండరాల నొప్పులనూ తగ్గిస్తుంది.బుగ్గలు, మెడ, నుదురు, కళ్లు, ముక్కు ఇలా ముఖంలోని అన్ని భాగాలను మసాజ్ చేసుకోవడంతో పాటు నిగారింపునూ పొందొచ్చు. అలాగే మెడ చుట్టు పేరుకుకున్న కొవ్వు తగ్గించి.. ముఖాన్ని %ఎ% షేప్‌లోకి మార్చుకోవచ్చు.ఈ టూల్ ఇంట్లో ఉంటే.. బ్యూటీ సెలూన్‌కి వెళ్లాల్సిన పనిలేదు. అంతేకాదు దీన్ని జిమ్‌కీ వెంట తీసుకెళ్లి.. మసాజ్ చేసుకోవచ్చు. టీవీ చూస్తున్నప్పుడు, విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు వినియోగించుకోవచ్చు. అవసరాన్ని బట్టి, ట్రీట్‌మెంట్‌ని బట్టి.. ఈ టూల్ చక్కగా యూజ్ అవుతుందని ఈ చిత్రాలను చూస్తే తెలిసిపోతుంది

## రోజూ ఓ కప్పు స్ట్రాబెర్రీలు తీసుకుంటే.. డిమెన్షియా పరార్!



స్ట్రాబెర్రీ అంటే ఇష్టంగా తినే వాళ్లకు ఇది గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. శాస్త్రవేత్తలు తాజాగా జరిపిన అధ్యయనంలో రోజూ స్ట్రాబెర్రీలు కనీసం ఎనిమిది తింటే డిప్రెషన్, డిమెన్షియా దరిదాపుల్లోకి కూడా రాదని చెబుతున్నారు. అందుకు సంబంధించిన పరిశోధనలు న్యూట్రియంట్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధనలను సిన్సినాటి యూనివర్శిటీకి చెందిన శాస్త్రవేత్తలు నిర్వహించారు. వారి పరిశోధనల్లో బయటపడ్డ ఆసక్తికర విషయాలెంటంటే..

సిన్సినాటి యూనివర్సిటీ పరిశోధకుల బృందం సుమారు 50 నుంచి 65 ఏళ్లు ఉన్న వ్యక్తుల సముహాలను రెండు గ్రూప్‌లుగా విడగొట్టారు. ఒక గ్రూప్ మొత్తానికి స్టాబెర్రీలు ఇవ్వగా, ఇంకో గ్రూప్‌కి సాధారణమైన రోజూవారి పళ్లను ఇచ్చారు. అయితే స్ట్రాబెర్రీలు క్రమతప్పకుండా తీసుకున్న గ్రూప్‌లో మెరుగైన జ్ఞాపకశక్తి, మానసిక స్థితి ఉన్నట్లు గుర్తించారు. అలాగే నిస్పృహ లక్షణాలను అధిగమించినట్లు తెలిపారు. మిగతా సముహంలో మానసిక స్థితి చాలా అధ్వాన్నంగా ఉండటమే గాక డిప్రెషన్ లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు.

మెరుగైన ఫలితాలు కనిపించిన సముహంలో కేవలం ఐదుగురు పురుషులు, సుమారు 25 మంది దాక మహిళలు ఉన్నారని. వారిందరూ మెరుగైన మానసిక స్థితి, మంచి జ్ఞాపకశక్తిని కలిగి ఉన్నారని అన్నారు. 12 వారాల పాటు ఎనిమిది చొప్పున స్ట్రా బెర్రీలు ఇస్తేనే ఇంత మెరుగైన ఫలితం కనిసించిందంటే ఓ కప్పు స్ట్రాబెర్రీలు రోజూ తీసుకుంటే ఇంకెంతో ఫలితం ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఈ డిమెన్షియా అనేది వ్యాధి కాదు. ఇది ఒకరకమైన మానసిక చిత్త వైకల్యం. సింపుల్‌గా చెప్పాలంటే మెమరీ నష్టం అనొచ్చు. మెదడు గుర్తుంచుకోగల సామర్థ్యాన్ని కోల్పోవడం. దీనివల్ల దైనందిన జీవితం గందరగోళంగా మారిపోతుంది. ఇది పార్కిన్‌సన్, అల్జీమర్స్ లాంటిదే కానీ దీనికి చికిత్స లేదు. జస్ట్ మందులతో నిర్వహించ గలం అంతే. ఇది తగ్గటం అంటూ ఉండదు. చివరికి ఒకనొక దశలో ఆయా పేషెంట్లకు తినడం అనేది కూడా కష్టమైపోతుంది. ప్రస్తుతం యూకేలో 65 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి 11 మందిలో ఒకరు ఈ డిమెన్షియా బారినపడుతున్నట్లు సిన్సినాటి పరిశోధకుడు రాబర్ట్ క్రికోరియన్ తెలిపారు. అయితే మనకు అందుబాటులో ఉండే ఈ స్ట్రా బెర్రీ పళ్లల్లో విటమిన్ సీ, మాంగనీస్, ఫోలేట్ (విటమిన్ %దీ%9), పోటాషియంలు ఉంటాయి. వీటితో మానసిక సమస్యలకు సంబంధించిన రుగ్మతలను నుంచి సునాయసంగా బయట పడవచ్చని పరిశోధ కులు చెబుతున్నారు.

## గ్రీన్ యాపిల్ తింటే ఆరోగ్య ప్రయోజనాలెన్నో!



ఈ కాలంలో.. గ్రీన్ యాపిల్ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని వైద్యులు చెబుతున్నారు.

ఈకాలంలో విరివిగా లభించే గ్రీన్స్ యాపిల్స్ తింటే ఆరోగ్యానికి మంచిది. ముఖ్యంగా మధుమేహగ్రస్తులు వీటిని తీసుకోవచ్చు. ఇవి షుగర్ లెవల్స్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి.

గ్రీన్ యాపిల్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల జీర్ణక్రియ సమస్యలను, మలబద్ధక సమస్యల్ని నివారిస్తుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా రక్షిస్తుంది.గ్రీన్ యాపిల్‌లో పోటాషియం మెండుగా ఉంటుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే రక్తపోటును తగ్గిస్తుంది.

గ్రీన్ యాపిల్స్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవాళ్లు ఈ ఫ్రూట్స్‌ని తింటే.. తక్కువ కాలంలోనే బరువు తగ్గుతారు అని వైద్యులు సలహా ఇస్తున్నారు.

## మొక్కజొన్న రోటీలతో ఆరోగ్యానికి మేలు




చలికాలంలో నచ్చిన వంటకాలు తింటూ శారీరక చురుకుదనం లోపించడంతో త్వరగా బరువు పెరిగే అవకాశం ఉంది. అయితే ఆహారంలో మార్పుల ద్వారా వింటర్‌లో మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవడంతో పాటు బరువు కూడా తగ్గవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. చలికాలంలో నచ్చిన వంటకాలు తింటూ శారీరక చురుకుదనం లోపించడంతో త్వరగా బరువు పెరిగే అవకాశం ఉంది. అయితే ఆహారంలో మార్పుల ద్వారా వింటర్‌లో మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవడంతో పాటు బరువు కూడా తగ్గవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.ఈ సీజన్‌లో అధిక క్యాలరీలతో కూడిన పరాటాలు, పూరీలకు బదులు బరువు నియంత్రణలో ఉండేందుకు మొక్కజొన్న రోటీలను తినడం మేలని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. మొక్కజొన్న రోటీలతో బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. మొక్కజొన్న గ్లూటెన్ రహితం కావడంతో గ్లూటెన్ సరిపడని వారు సైతం నిరభ్యంతరంగా దీన్ని తీసుకోవచ్చు.

## నయనానందం.. నయాగరా జలపాతం..




నయాగరా జలపాతం అంటే మూడు జలపాతాల మొత్తానికి ఉన్న సామూహిక నామం. అమెరికా,కెనడాల మధ్య నయాగరా నదిపై ఉన్న అతిపెద్ద జలపాతం ఇది. ఈ జలపాతం గుర్రపునాడా ఆకారంలో ఉంది. అమెరికన్ ఫాల్స్, బ్రైడల్ వెయిల్ ఫాల్స్ అమెరికన్ ప్రాంతంలో ఉన్నాయి. బ్రూస్ ట్రిగ్గర్ అనే ఇరాకీ శాస్త్రజ్ఞుని అభిప్రాయం ప్రకారం, ఫ్రెంచి మ్యాప్‌లో చూపించినట్లుగా 17వ శతా బ్దానికి చెందిన నయాగరేగా అనే జాతికి చెందిన ప్రజలు ఈ ప్రాంతంలో నివసించేవారనీ, దాన్నుంచి ఈ జలపాతానికి ఈ పేరు వచ్చిఉండవచ్చునని ఆయన భావన. ఈ జలపాతం వల్ల ఉత్పన్నమయ్యే అపారమైన శక్తిని విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించవచ్చునని ఏనాడో గుర్తించడం జరిగింది. 1759లో మొట్టమొదటి సారిగా అలాంటి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. డేనియల్ జాన్‌కైర్ తన సామిల్ అవసరాలకోసం దీనిపై ఒక కాలువను నిర్మించాడు. నయాగరా జలపాతం రెండు భాగాలుగా విభజించబడింది. అమెరికన్ సరిహద్దు తీరం, కెనడా సరిహద్దు తీరం మధ్య దూరం 3,409 అడుగులు. జలప్రవాహం శిఖరాగ్రంలో ఉండే సమయంలో నయాగరా జలపాతం నుండి సెకనుకు 2,02,000 ఘనపు అడుగుల జలం పడుతుంది. ఈ జలం నయాగరా నదిగా ప్రవహించి, ఒంటారియా సరస్సును చేరుకుంటుంది. ఇది వసంతకాలం చివరి భాగంలో అంటే ఎండాకాలం ఆరంభంలో అత్యధికంగా ప్రవహిస్తుంది.





## పసందైన పనస రకాలు..!





తేనెలూరే తీయని తొనలతో నోరూరించే పనస పండ్లు. ఆర్టో కార్పస్ హెటిరో పిల్లస్ దీని శాస్త్రీయ నామం. మోరేసి కుటుంబానికి చెందిన ఈ చెట్టు జన్మస్థలం తూర్పు ఆసియా. మల్బరీ కుటుంబానికి చెందిన చెట్టు ఇది. వీటిలో ప్రధానంగా రెండు రకాలు ఉంటాయి. ఒకటి కూర పనస. దీని కాయలు చిన్నవిగాను ఆకులు కత్తిరించినట్లుగా ఉంటాయి. రెండవది పండు పనస. అంటే తినేది. కాయలు పెద్ద పరిమాణంలోనూ, ఆకులు కాస్త చిన్నగాద మందంగా ఏకరీతిగా ఉంటాయి. ఇటీవల కాలంలో వీటిలో అనేక రకాలు వచ్చాయి. కుండీల్లో కాపునిచ్చే రకాలెన్నో అందుబాట్లోకి వస్తున్నాయి. వేసవి సీజన్లో పండ్లు కాస్తాయి. ఈ వారం వాటి గురించి తెలుసుకుందాం.

బోనసాయ్.. : రెండడుగుల ఎత్తులో చిన్నపాటి కుండీలో నిమ్మపండు లాంటి పనస పళ్ళు కాస్తే ఎలా ఉంటుంది. ఆ ఊహే వినడానికి ఎంతో ఆసక్తిగా ఉంది కదా! అలాంటిది నేరుగా చూస్తే ఎంత ఆశ్చర్యంగా ఉంటుంది. అదే థాయిలాండ్ బోనసారు పనస. థాయి లాండ్ దేశానికి చెందిన ఈ మొక్క ధర అక్షరాలా లక్ష.

బ్లాక్‌గోల్డ్ .. : కాయలు పసుపు రంగులో ఉండి, ముగ్గిన తర్వాత నల్లని మచ్చల కింద మారిపోతాయి. పండులోని తొనలు చాలా తియ్యగా ఉంటాయి. ఇది భారతదేశ దేశవాళీ రకం. నాటిన ఐదవ ఏట నుంచి కాపు మొదలవుతుంది. 50 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. పండిన వెంటనే కాయలు ఉపయోగించుకోవాలి. నిల్వ ఉండవు.

ఎర్ర పనస.. : ఇప్పుడిప్పుడే మార్కెట్లో అడుగుపెడుతున్న పనస మొక్క ఎర్ర పనస. ఇదీ థాయిలాండ్ రకం. కాయలు ఎర్రగాను, చూడ్డానికి చాలా అందంగా ఉంటాయి. లోపల గుజ్జు గోల్డ్‌స్పాట్ రంగులో ఉండి, చాలా తియ్యగా ఉంటుంది. మొక్క నాటిన మూడేళ్లకే కాపు కాస్తుంది. ఐదారు అడుగుల ఎత్తులోనే మంచిగా కాయలు కాస్తాయి. కాకపోతే కాపు కొంచెం తక్కువే.

చీనా.. : చిన్న చిన్న పనసకాయలు వంకరటింకరగా కాస్తూ ఉంటాయి. అందులో తొనలు కూడా చిన్నగా ఉంటాయి. రుచి మాత్రం అమోఘం. మొక్క నాటిన మూడేళ్ల నుంచే కాపు కాస్తుంది. నల్లరేగడి, ఎర్ర రేగడి, ఇసుక నేలల్లో కూడా ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. ఇళ్లల్లో పెంచుకునే రకాల్లో ఇదొకటి.

కొచ్చిన్.. : ఇది కుండీలో కూడా పెంచుకునే వెసులుబాటు ఉండే పనస మొక్క. కాయలు గుండ్రంగా, కోలగా ఉండి, చిన్నగా కాస్తుంటాయి. రెండు రకాలుగా ఉపయోగపడటం దీని ప్రత్యేకత. లేతగా ఉన్నప్పుడు కూర చేసుకోవచ్చు. ముగ్గిన తర్వాత పండులా ఆరగించవచ్చు. నాటిన ఏడాదికే కాపు కాస్తుంది. వర్షం తగలకుండా ఉంటే ఆరు నెలల వరకూ కాపు వస్తుంది. ఇది ఆధునిక రకం పనస మొక్క.

డ్యాంగ్ రస్మి .. : కాయలు లావుగా, పొడవుగా కుంచాకారంలో ఉంటాయి. ఒక్కొక్క దానిలో 100 పైనే తొనలు ఉంటాయి. వాణిజ్యపరంగా లాభసాటైన పంట. మొక్కలు నాటిన నాలుగైదు సంవత్సరాల్లో కాపు మొదలవుతుంది. చెట్టు ఎంత పెద్దది పెరిగితే అన్ని ఎక్కువ కాయలు కాస్తుంది.

గోల్డెన్ నెగ్గేట్.. : కాయలు బంగారుఛాయలో నిగనిగలాడుతూ కనిపిస్తాయి. తొనల రుచి మధురంగా ఉంటుంది. నాటిన రెండున్నర ఏళ్లకే కాపు మొదలవుతుంది. మొక్క ఐదారడుగులు పెరుగుతుంది.

సదా.. : కూర పనసలో ఒక రకం సదా పనస. కాయలు కాస్త చిన్నవిగా ఉంటాయి. ఈ కాయల ఉపరితలం మీద ఉండే పొట్టును, లోపల గుజ్జు భాగాన్ని కూడా కూర చేసుకుంటారు. మొక్క మూడో ఏట నుండి కాపు కాస్తుంది. చాలా ఎత్తు పెరుగుతుంది.

బాహుబలి.. : ఒక్కొక్కటి వంద కిలోల వరకూ బరువున్న కాయలు కాసే అరుదైన పనస చెట్టు ఇది. ఎక్కువగా శ్రీలంక దేశంలో ఉంటాయి. చెట్టు కూడా చాలా పెద్దగా పెరుగుతుంది.



# విస్తృతంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్



**విజయనగరం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార కేన్సర్ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 14 సంవత్సరాల వయస్సు గల బాలికలందరికీ హెచ్‌పివి టీకా వేయనున్నట్లు, ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్ మూడు నెలల పాటు కొనసాగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గర్భాశయ ముఖద్వార కేన్సర్‌ను ముందుగానే నివారించడంలో ఈ టీకా అత్యంత ప్రభావవంతమైనదని, మహిళల ఆరోగ్యానికి ఇది రక్షణ కవచంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా అన్ని శాఖలకు స్పష్టమైన బాధ్యతలను అప్పగించారు. రెవెన్యూ, పంచా యతీ రాజ్ శాఖలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించగా, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వ ఆసు పత్రులు, సిహెచ్‌సిల్లో పీడియాట్రిషియన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కుంటున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తల ద్వారా బడి బయట ఉన్న బాలికలను గుర్తించి వారికి కూడా టీకా అందించే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఐఎంఏ మరియు క్యాన్సర్ సొసైటీలు వంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్ కోరారు.

# పరిశ్రమల ఏర్పాటుకు భూముల పరిశీలన



**మాకవరపాలెం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : పరిశ్రమల ఏర్పాటు కోసం మండ లం లోని పైడిపాల, పెద్దిపాలెం, బూరుగు పాలెం, తూటిపాల రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వ, డి.పట్టా భూములను సోమవారం రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల కార్యదర్శి యువరాజ్ పరిశీలించారు. సమీపంలో వున్న పాపయ్యపాలెం రిజర్వాయర్ గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసు కున్నారు. మండలంలో 737 సర్వే నంబరులో ఏ కంపెనీని ఎంతెంత భూమిని కేటాయిం చారు? ఏయే కంపెనీలు ఏర్పాటవుతున్నాయి వంటి వివరాలను కలెక్టర్ విజయకృష్ణన్ నుంచి తెలుసుకున్నారు. కాగా పైడిపాల, పెద్దిపాలెం, బూరుగుపాలెం, తూటిపాల గ్రామాల పరిధిలో రెవెన్యూ అధికారులు ఇటీవల సర్వే చేసి 4,259 ఎకరాల ల్యాండ్ బ్యాంకు వున్నట్టు గుర్తించారు. తాజాగా ఈ భూములను, వీటికి సంబంధించిన మ్యాపులను రాష్ట్రస్థాయి అధికారులు పరిశీలించారు. వీటిల్లో అత్యధి కంగా డి.పట్టా భూములు వున్నాయి. ఇందులో సాగులో వున్న మామిడి, జీడిమామిడి, సరుగుడు తోటలను వారు చూశారు. వీరి వెంట ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహా రావు, ఆర్డీవోఓ వీవీ రమణ, తహశీల్దార్ ముజీబ్, మండల సర్వేయరు వెంకటేశ్వరరావు వున్నారు.

# క్రోసూరులో డయేరియా భయం

## గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇస్తున్న నాయకులు



**పల్నాడు జిల్లా, మార్చి 10 (నేటి మనదేశమ్)** : మెట్లు లేక రెండేళ్ల నుండి శుభ్రం చేయని ట్యాంక్ నుండి సరఫరా అవుతున్న నీరు తాగుతున్నామని, పలు ప్రాంతాల్లో డయేరియా ప్రబలడం చూస్తే భయంగా ఉందని క్రోసూరు గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్యాంకుకు మెట్లు నిర్మించి ట్యాంక్ శుభ్రం చేసి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో విన్నవించారు. సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, క్రోసూరు గ్రామ కార్యదర్శి చిలకా ఏషియ్య మాట్లాడుతూ 300కు పైగా దళిత కుటుం బాలకు ఈ ట్యాంకు నుండే నీరు సరఫరా అవుతాయని, ట్యాంకు సమస్యను ఎంపిడిఓ దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని చెప్పారు. తాగునీటి అంశానికి ప్రాధాన్య మివ్వాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. గ్రామంలో జల్ జీవన్ మిషన్ కింద పైపులు వేసినా నీరు సరఫరా కావడం లేదని, మరికొన్ని ప్రాంతాలకు పైపులైను అసలు వేయలేదని తెలిపారు. అన్ని ప్రాంతాలకు పైపులైను వేసి, ప్రతి ఇంటికీ కుళాయిలు కనెక్షన్ ఇచ్చి రక్షిత నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి స్పందిస్తూ..

ట్యాంకుకు శాశ్వత మెట్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లను ఆదేశించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు నాగమల్లేశ్వరరావు, క్రోసూరు గ్రామస్తులు ఉన్నారు.

## గ్యాస్ ధరల పెంపుపై కోట జంక్షన్ వద్ద రాస్తారోకో

**విజయనగరం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.115 పెంపును నిరసిస్తూ సోమవారం స్థానికులు సిపిఎం ఆధ్వర్యంలో కోట జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా ఉచిత గ్యాస్ సిలెండర్లు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు కారణంగా అన్ని రకాల నిత్యవసర సరుకులు ధరలు పెరిగి మరింత భారంగా మారనున్నాయన్నారు. పెరిగిన గ్యాస్ ధరలు వలన ఆటో ఛార్జీలు, తినుబండారాలు ధరలు పెరిగి మరింత భారంగా మారనున్నాయన్నారు.

## కిడ్నీ బాధితునికి

# మంత్రి ఆర్థిక సాయం



**రామచంద్రపురం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కిడ్నీ బాధితునికి కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.30 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడి వరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం కేసన కూరుపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాస్ తన రెండు కిడ్నీలు పాడై అత్యవసర చికిత్స పొందుతున్నాడు. శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక కూటమి పార్టీల నాయకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన తక్షణ సాయంగా రూ.30 వేలను అందిం చారు. ఆర్థిక సాయం అందించిన బాధితుని భార్య రేఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# గుంకలాం ప్రధానోపాధ్యాయునికి జాతీయ అవార్డు



**విజయనగరం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : విజయ నగరం మండలం గుంకలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వెలమల శ్రీనివాస్ విద్యా రంగంలో అందించిన విశిష్ట సేవలకు గాను ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన రాష్ట్రీయ సేవా సమ్మాన్ - 2026 అవార్డ్స్ కార్య క్రమంలో జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్ మరియు కారవాన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. సోమవారం శ్రీనివాస్ ఈ అవార్డును జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి వద్ద ప్రదర్శించి, ఆయన చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీనివాస్‌ను అభినందిస్తూ, విద్యారంగంలో ఆయన చేసిన సేవలు ప్రశంస నీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధి, నూతన బోధన విధానాల అమలులో ఆయన చేసిన కృషికి గాను జాతీయ అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో విద్యా రంగంలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## 38 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**నిడదవోలు (తూర్పుగోదావరి) నేటి మనదేశమ్** : నిడదవోలు క్యాంపు కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు రూ.26.32 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి కందుల దుర్గేష్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కన్నీరు తుడిచే చేయి.. కష్టం తీర్చే గుండె.. కూటమి ప్రభుత్వానికి నిరంతర ఆయుధాలు" అని అన్నారు. 19 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో అక్షరాలా 673 మందికి రూ.5,12,20,251 లబ్ధి చేకూర్చామన్నారు. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలకు ఈ నిధులు కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్‌లో కలెక్టర్‌కు సత్కారం




**కడప, మార్చి 10 (నేటి మనదేశమ్)** : నీతి అయోగ్ ప్రాంతీయ సదస్సులో నీతి ఆయోగ్ ఉపకార్యదర్శి సత్కారాన్ని కడప కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అందుకున్నారు. వైఎస్ఆర్ జిల్లాలో ప్రారంభించిన స్మార్ట్ కిచెన్ దేశానికే ఆదర్శమని నీతి అయోగ్ ప్రాంతీయ సదస్సులో నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి గౌరవ్ కత్యార్, సభ్యులు కొనియాడారు. సోమవారం విశాఖపట్నంలో ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం, ఆకాంక్షిత మండలాల కార్యక్రమంలో భాగంగా దక్షిణ ప్రాంత నీతి ఆయోగ్ ప్రాంతీయ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరు కూరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...

ః స్మార్ట్ కిచెన్ః కార్యక్రమం ద్వారా ఆహార తయారీ వ్యవస్థలో సామర్థ్యం, పరిశుభ్రత, పోషకాహార నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగాపెట్టుకున్నామన్నారు.

## డిఎంహెచ్ఓ పేరుతో వస్తున్న

# నకిలీ ఉద్యోగ ప్రకటనలు నమ్మవద్దు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ జీవన రాణి



**విజయనగరం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : సామాజిక మాధ్యమాల్లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీ జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ నుండి ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయలేదని తెలిపారు. సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల ద్వారా వస్తున్న నకిలీ కాల్స్, మెసేజ్లు నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే అస్సలు నమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబం ధించిన అధికారిక సమా చారం ప్రభుత్వం నిబంధనల ప్రకారం మాత్రమే ప్రముఖ దినపత్రికలు మరియు అధి కారిక వెబ్‌సైట్ల ద్వారా ప్రకటించబడుతుందని తెలిపారు. మోసపూరితమైన ఫోన్ కాల్స్, మెసేజ్లు లేదా నకిలీ నియామక పత్రాలను నమ్మి ఎవరూ డబ్బులు చెల్లించ వద్దని, ఇటువంటి పుకార్ల పట్ల అభ్యర్థులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి కోరారు.

# రామ్మోహన్‌నాయుడిపై విమర్శలు చేయడం తగదు

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**పాతపట్నం (శ్రీకాకుళం) మార్చి 10 (నేటి మనదేశమ్)** : కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడి పై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదని ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు.

తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. వైసీపీ హయాంలో కనీసం రోడ్డు సౌకర్యమై నా కల్పించలేక పోయారని, ఇప్పుడు టీడీపీ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి బాటపడు తుందన్నారు. ఒడిశాతో సంబంధ ముండే నీటిపారుదల సమస్యలపై కేంద్ర మంత్రికి అ వగాహన ఉందన్నారు. నేరడి బ్యారేజీ సమ స్య పరిష్కారం కోసం ఇప్పటికే హామీ ఇచ్చారన్నారు.

పాతపట్నంలో నీలమణి దుర్గ అమ్మ వారి ఆలయం వద్ద జాతీయ రహదారి న మూనా మార్చుడంలో చూపిన చొరవ అలాగే పలు రోడ్లు, విద్యాసంస్థల నెలకొల్పడంలోనూ చూ పుతున్న చొరవ ఎనలేనిదన్నారు.

# జాబ్ కేలండర్ విడుదల చేయాలి



**విశాఖపట్నం, మార్చి 10 (నేటి మనదేశమ్)** : నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ కేలండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు మాట్లాడుతూ, జిల్లాలో నిరుద్యోగ యువత ఫీజులు కట్టి కోచింగ్ తీసు కుంటున్నారని, రీడింగ్ రూములు, హాస్టళ్లకు డబ్బులు వెచ్చించి చదు వుతూ ఉద్యోగాల నోటి ఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రాక పోవడంతో ఇబ్బం దులు పడుతున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కలకు ముందు జాబ్ కేలం డర్ ఇస్తామని హామీ ఇచ్చిం దని, అధికారం లోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా నేటికీ విడుదల చేయలేదని తెలి పారు. కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇవ్వాలని, యూనివర్సిటీలలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసి యేట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, లైబ్రరీ, యానిమల్ హస్బండ్రీ పోస్టులు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో...

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు గణేష్, రాము, అరుణ్, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ




**అయినవిల్లి మార్చి 10 (నేటి మనదేశమ్)** : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా స్వచ్ఛ రథాన్ని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తుక్కు ఇవ్వండి సరకులు తీసుకోండి' అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుందన్నారు. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను రథం సిబ్బంది అందజేస్తారని తెలిపారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# అంతు చిక్కని ప్రభాస్ ఆలోచనలు



టాలీవుడ్ టాప్ హీరోల్లో అత్యధిక డిమాండ్ ఉన్నది ఎవరికయ్యా అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు ప్రభాస్. తెలుగులోనే కాదు హిందీలోనూ గ్యారెంటీ మార్కెట్ సంపాదించుకున్న డార్లింగ్ ఏకకాలంలో మూడు సినిమాలు సెట్స్ మీద పెట్టిన సంగతి తెలిసిందే. ఫౌజీ బ్యాలన్స్ ఉండగానే స్పిరిట్ మొదలైపోయింది. దీని గురించి మాట్లాడుతుండగానే కల్కి 2ని స్టార్ట్ చేశారు. ఇదంతా ఊహకందని వేగం. జూనియర్ ఎన్టీఆర్ డ్రాగన్ తో ప్రశాంత్ నీల్ బిజీ ఉన్నప్పటికీ ఈ ఏడాదిలోనే సలార్ 2 శౌర్యంగపర్వం మొదలైపోతుందని ఇన్ సైడ్ టాక్. రాజా సాబ్ వైఫల్యాన్ని ప్రభాస్ లైట్ తీసుకున్నాడు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఊరట దక్కేందుకు నిర్మాత విశ్వప్రసాద్ కు మరో మూవీ హామీ ఇచ్చాడు. తనను కలుస్తున్న దర్శకులను నో అనకుండా కథలు వింటున్నాడు. ఇప్పుడీ డిస్కషన్ కు కారణం ఒక ఫోటో. మలయాళంలో కల్ట్ కంటెంట్ గా చెప్పుకునే ఎకో, కిష్కిందకాండం దర్శకుడు దింజిత్ అయ్యతన్ ఇటీవలే ప్రభాస్ ని కలుసుకున్నాడు. ఏదైనా స్టోరీ చెప్పడానికేమోనని అభిమానులు అనుమాన పడుతున్నారు. ఇతను ఇటీవలే ధనుష్ ని కూడా కలిశాడు. ఒకవేళ నిజంగా డార్లింగ్ కాంబోలో మూవీ ఏదైనా ప్లానింగ్ ఉందేమోనని ఫ్యాన్స్ కి సందేహం కలుగుతోంది. అలాని ఎగ్జైట్ మెంట్ కూడా లేదు. ఎందుకంటే మల్లువుడ్ దర్శకుల శైలి మన కమర్షియల్ ఫార్ములాకు సూట్ అవ్వదు. వాళ్ళ స్లో నెరేషన్, డిటైలింగ్ మన ఆడియన్స్ ఓటిటిలో చూస్తారు తప్పించి థియేటర్లలో భరించలేరు. అందుకే ప్రేమలు, మంజుమ్మల్ బాయ్స్ లాంటి ఒకటి రెండు తప్ప మిగిలిన మలయాళ సినిమాలేవీ తెలుగులో థియేటర్ డబ్బింగ్ కాలేదు. అలాంటప్పుడు ప్రభాస్ కు ఈ జానర్లు, బ్యాక్ డ్రాప్ లు అంతగా సెట్ కావు. ప్రస్తుతానికి జరిగింది కేవలం కలయిక కాబట్టి ఆ ఫోటోని బట్టి కంక్లూజన్ కు రాలేం కానీ ప్రభాస్ కు కనక సదరు డైరెక్టర్ల శైలి, స్టోరీ నచ్చితే ఓకే చెప్పేందుకు వెనుకాడడు. అదే ఫ్యాన్స్ ని టెన్షన్ కు గురి చేస్తోంది. మొత్తానికి స్పీడ్ తగ్గించకుండా వరసగా సినిమాలు చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్న ప్రభాస్ డైరీ ఇంకో మూడు సంవత్సరాల దాకా చాలా బిజీగా ఉంది. ఈలోగా ఏమేం కాంబోలు కుదురుతాయో చూడాలి.




## నోరు జారిన నటకిరీటి... మరో కొత్త వివాదం



అదేంటో సీనియర్ నటులు రాజేంద్రప్రసాద్ పదే పదే నోరు జారే తప్పులు చేస్తూనే ఉన్నారు. రాబిన్ హుడ్ టైంలో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ని ఉద్దేశించి కామెంట్ విసరడం, ఎస్వి కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలో ఆలీని ఏకవచనంతో బూతు అర్థం వచ్చేలా పిలవడం సోషల్ మీడియాలో చాలా వైరలయ్యాయి. ఇక్కడ చెప్పింది రెండు ఉదాహరణలే కానీ ఇంకా బోలెడు ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. తాజాగా ఒక ఈవెంట్లో కాంతారావుని పొగిడే క్రమంలో తమిళ లెజెండరీ నటులు ఎంజిఆర్ ని కాస్త అభ్యంతరకర భాషలో తగ్గించి రాజేంద్రప్రసాద్ మాట్లాడ్డం వివాదానికి దారి తీస్తోంది. కత్తివీరుడు కాంతారావునిం చూసి ఎంజిఆర్ తెగ భయపడేవాడని, బిజినెస్ మెన్ లో మహేష్ బాబు బ్రహ్మీజీకి వార్నింగ్ ఇచ్చిన రేంజ్ లో పోల్చేసరికి అక్కడున్న వారు ఆశ్చర్యానికి గురయ్యారు. నిజానికి ఆ కంపారిజన్ అవసరం లేదు ప్రాక్టికల్ గా మాట్లాడితే ఎంజిఆర్ చూసిన ఎత్తులు, అందుకున్న శిఖరాగ్రం కాంతారావు చేరుకోలేదు. దేవుడిగా కొలవబడలేదు. ఇప్పటికీ ఎంజిఆర్ ఫోటో వాడుకుని సినిమాలు తీసే దర్శకులు ఉన్నారు. కార్తీ వా వాతియర్ ఆ కోవలోకే వస్తుంది. కానీ మనకు ఎన్టీఆర్ ఎలాగో తమిళులకు ఎంజిఆర్ అలాగన్న మాట. తమిళనాడులో మనం చూసే స్థానిక పార్టీల రాజకీయ అధిపత్యానికి ఆద్యులు ఎంజిఆరే. అలాంటిది ఎంజిఆర్ ని కాంతారావుతో పోలుస్తూ అంత మాట అనేసరికి కోలీవుడ్ మూవీ లవర్స్ భగ్గుమంటున్నారు. పద్మశ్రీ వచ్చిన వేళ నటకిరీటి ఇలా స్లిప్ కావడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. వయసు ప్రభావం కావొచ్చు వేరే ఏదైనా కారణం కావొచ్చు, పదే పదే ఇలా దొరికిపోవడం ఆయన వయసు, అనుభవానికి సరికాదు. మనం మనం వంద అనుకుని సారీలు చెప్పుకోవచ్చు. అదేం తప్పు కాదు. కానీ మనకు సంబంధమే లేని ఎంజిఆర్ ని తీసుకొచ్చి చులకన చేయడమే బాలేదు. కాంతారావు అద్భుతమైన ఆర్టిస్టు. అందులో సందేహం లేదు. ఆయన సినిమాలు, వేసిన గొప్ప పాత్రల గురించి పొగడాల్సింది పోయి ఇలా కాంట్రావర్సీ చేసుకోవడం ఏమిటో.

## తొమ్మిది రోజులే ఉంది భగత్ గారూ !



పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కౌంట్ డౌన్ వేగంగా జరిగిపోతోంది. మార్చి 26 రావాల్సిన ఉస్తాద్ భగత్ సింగ్ హఠాత్తుగా మార్చి 19కే రిలీజ్ కావాలని నిర్ణయం తీసుకోవడంతో ఒక్కసారిగా అభిమానుల్లో కదలిక వచ్చేసింది. దర్శకుడు హరీష్ శంకర్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫ్యాన్స్ నుంచి ఎప్పటికప్పుడు రియాక్షన్లు విశ్లేషించే పని చేసుకుంటూనే ఇంకోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వ్యవహారాలు, రీ రికార్డింగ్ మొదలైన వర్క్స్ లో టీమ్ చాలా బిజీగా ఉంది. అయితే ఫ్యాన్స్ ఖంగారు పడుతున్న విషయం ఒకటుంది. ఇప్పటిదాకా రెండు పాటలు వచ్చాయి. టైటిల్ సాంగ్ కి మిశ్రమ స్పందన వచ్చింది. దేఖ్ లేంగే సాలాకు మొదట్లో హడావిడి కనిపించింది కానీ చికిరి చికిరి అంత మేజిక్ చేయలేదు. మూడోది కాలర్ ఏత్తరా అంటూ రేపు రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ ఇంకో రెండు మూడు రోజుల్లో సిద్ధం కావాలి. చివరి నిమిషం దాకా నానబెట్టేందుకు దీనికి ఓజికు ఉన్నంత హైప్ లేదు. అందుకే సరైన ప్లానింగ్ చాలా అవసరమవుతోంది. మిగిలింది తొమ్మిది రోజులే. ఒకపక్క దురంధర్ రివెంజ్ అడ్వాన్స్ బుకింగ్స్ హోరెత్తిపోతున్నాయి. హైదరాబాద్ ఒకటే కాదు అన్ని మెయిన్ సెంటర్స్ లో టికెట్ల అమ్మకాలు చేసేస్తున్నారు. చాలా షోలు ఆల్రెడీ హౌస్ ఫుల్ అయ్యాయి. ఉస్తాద్ భగత్ సింగ్ కు రాత్రి ప్రీమియర్లు ఉండకపోవచ్చు. అదే జరిగితే మరుసటి రోజు మార్చి 19 తెల్లవారుజాము నాలుగు నుంచి బెనిఫిట్ షోలు వేయొచ్చు. తెలంగాణలో లేకుండా ఏపీలో మాత్రమే టికెట్ హైక్స్ తీసుకునే అవకాశం ఉందట. ఓపెనింగ్స్ విషయంలో ఎవరికీ డౌట్ లేదు కానీ ఉస్తాద్ భగత్ సింగ్ మీద ఆసక్తి రెట్టింపు కావాలంటే సరైన కంటెంట్ వదలాలి. ఇప్పటిదాకా శ్రీలీల, రాశిఖన్నా, పార్తిబన్ పాత్రలను పోస్టర్లలో చూడటమే లైవ్ దర్శనం జరగలేదు. దాంతో పాటు పోలీస్ ఆఫీసర్ డ్రెస్ ఉన్న పవన్ వేరియేషన్స్ ని జనంలోకి ఇంకా బాగా తీసుకెళ్లాలి. పబ్లిసిటీ ఎక్కువ చేయకపోయినప్పటికీ ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ తో అంచనాలు ఎక్కడికో వెళ్ళిపోతాయనే నమ్మకంతో టీమ్ ఉంది. చూడాలి మరి ఏం జరగనుందో.

## పుష్ప ఫ్లవర్ డైలాగ్... మంచు లక్ష్మి ముందే



పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా ఫైర్.. వైల్డ్ ఫైర్ అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో తెలిసిందే. పుష్ప: ది రైజ్ రిలీజైనపుడు ఈ డైలాగ్ సోషల్ మీడియాను ఒక ఊపు ఊపేసింది. కాల క్రమంలో కల్ట్ స్టేటస్ తెచ్చుకుంది. ఐతే ఇప్పుడు మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషించిన లేచింది మహిళా లోకం సినిమాలోనూ అచ్చం ఇలాంటి డైలాగే ఉంది. దాన్ని మంచు లక్ష్మే పలికింది. పుష్ప డైలాగ్‌ను మీరు కాపీ కొట్టారేంటి అని అడిగితే.. తమది కాపీ డైలాగ్ కాదని నవ్వుతూనే స్పష్టం చేసింది మంచు లక్ష్మి. పుష్ప సినిమా కంటే ముందే తమ మూవీ షూటింగ్ పూర్తయిందని.. అల్లు అర్జున్ కంటే ముందే తాను ఫ్లవర్-ఫైర్ డైలాగ్ చెప్పానని ఆమె వెల్లడించింది. సుకుమార్ గారికి కూడా ఈ విషయం చెబుతున్నా అంటూ ఆమె క్లారిటీ ఇచ్చింది. ఇక లేచింది మహిళా లోకం మూవీలో మోహన్ బాబు కల్ట్ మూవీ పెదరాయుడులోని ఫిష్ అండ్ ఫిషర్ మ్యాన్ డైలాగ్‌తో పాటు మంచు విష్ణు ఒక ప్రెస్ మీట్లో ఆవేశంతో అన్న లెట్ దెమ్ నో అంకుల్ డైలాగ్‌ను అనుకరించే ప్రయత్నం చేశారు. దీని గురించి మంచు లక్ష్మిని అడిగితే.. అవి తన ప్రమేయం లేకుండా సినిమాలో పెట్టిన డైలాగులని.. తానేమీ డబ్బులిచ్చి రాయించుకోలేదని.. వీటితో తనకేం సంబంధం లేదని ఆమె స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరిగే ట్రోలింగ్, కామెంట్ల గురించి స్పందిస్తూ.. ఒకప్పుడు తాను ఇలాంటి వాటికి కంగారు పడిపోయేదాన్నని.. ఇప్పుడు చాలా లైట్ అని.. మన వల్ల ఒకరు బతుకుతుంటే బతుక్కోని అనుకుంటున్నానని.. ఎవరేం చేసుకోవాలనుకుంటే అది చేసుకోవచ్చని ఆమె కామెంట్ చేసింది. తాను ఇంతకుముందు మీడియాతో మాట్లాడేటపుడు కూడా.. ఏం మాట్లాడితే ఏమవుతుందో అని జాగ్రత్తగా మాట్లాడేదాన్నని.. ఇప్పుడు అలాంటి ఫీలింగ్ ఏమీ లేదని.. ఏమనిపిస్తే అది మాట్లాడేయగలుగుతున్నానని మంచు లక్ష్మి వ్యాఖ్యానించింది.



# బిజినెస్ న్యూస్



## చమురు కూల్.. స్టాక్ మార్కెట్ ఖుష్..

### సెన్సెక్స్ 640 పాయింట్లు పైకి



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండ్రోజుల వరుస భారీ నష్టాల నుంచి బయట పడ్డాయి. ఇరాన్‌తో యుద్ధానికి త్వరలో ముగింపు పలుకుతామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు మదుపర్లకు ఊరటనిచ్చాయి. దీనికితోడు చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా ఆంక్షలను సడలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం సెంటిమెంట్ బలోపేతం చేసింది. దీంతో నిన్న 100 డాలర్ల ఎగువన ట్రేడైన బ్యారెల్ చమురు ధర.. 90 డాలర్ల దిగువకు చేరింది. ఈ క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 24,200 మార్కును దాటింది. సెన్సెక్స్ ఉదయం 78,375.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,566.16) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 78,526.25 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 639.82 పాయింట్ల లాభంతో 78,205.98 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 233.55 పాయింట్ల లాభంతో 24,261.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండిగో, మారుతీ సుజుకీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ స్టాక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 91.36 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5,176.72 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## చైనా ఎఫ్‌డీఐలకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్




భారత్‌తో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చైనా సహా మిగిలిన అన్ని దేశాల ఎఫ్‌డీఐల విషయంలో ఉన్ననిబంధనలను సరళతరం చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. ఈ మేరకు ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి. గల్వాన్ లోయలో 2020లో భారత్- చైనా సైనికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కారణంగా ఆ దేశంతో సంబంధాలు క్షీణించాయి. దీంతో టిక్ టాక్, వియ్‌చాట్ వంటి 200 యాప్‌లను భారత్ నిషేధించింది. ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలనూ భారత్ తిరస్కరించింది. ఆ దేశం నుంచి వచ్చే ఎఫ్‌డీఐల నిబంధనలనూ కఠినతరం చేసింది. ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని 2020లో ప్రెస్ నోట్ 3ని ప్రభుత్వం జారీ చేసింది. భారత్‌తో సరిహద్దులను పంచుకునే దేశాలన్నింటికీ ఈ ప్రెస్ నోట్ 3 వర్తిస్తుందని తెలిపింది. చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, అఫ్గానిస్థాన్ లాంటి దేశాలు ఇందులో ఉన్నాయి. రెండేళ్ల క్రితమే ప్రస్తావన ఎన్డీయే మూడోసారి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే చైనా ఎఫ్‌డీఐల అంశం ప్రస్తావనకు వచ్చింది. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల గురించి ప్రస్తావన ఉంది. చైనా ఎఫ్‌డీఐలతో దేశీయంగా తయారీని పెంచవచ్చని, తద్వారా ఇక్కడి నుంచి విదేశాలకు వస్తువులను ఎగుమతి చేయొచ్చని పేర్కొంది. అమెరికా, యూరప్‌లు చైనాకు ప్రత్యామ్నాయాన్ని చూస్తున్న వేళ.. ఆ ప్రయోజనాన్ని పొందొచ్చని పేర్కొంది. చైనా పెట్టుబడులను ఆహ్వానించి ఆ ఉత్పత్తులను ఎగుమతి చేయడం మెరుగైన ఆలోచనగా సర్వే అభిప్రాయపడింది. కాబట్టి చైనా ఎఫ్‌డీఐలను ప్రోత్సహించాలని పేర్కొంది. నిబంధనలు కఠినం కావడంతో చైనా నుంచి వచ్చే ఎఫ్‌డీఐలు తగ్గాయి. 2000 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ మధ్య చైనా నుంచి కేవలం 2.51 బిలియన్ డాలర్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. దేశంలోకి వచ్చే మొత్తం ఎఫ్‌డీఐల్లో చైనా 23వ స్థానంలో ఉంది.

## భారత్‌లో యాపిల్ జోరు..



ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా ఉన్న భారత్‌లో ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ (ూజూజూశ్రీవ) జోరు పెంచింది. ప్రపంచవ్యాప్తంగా విక్రయిస్తున్న ఐఫోన్లలో 25 శాతం భారత్‌లోనే తయారవుతున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ వెల్లడించింది. 2025లో దేశంలో ఐఫోన్‌ల ఉత్పత్తి దాదాపు 53 శాతం పెరిగినట్లు తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాపై విధించిన భారీ సుంకాలను తప్పించుకొనేందుకు యాపిల భారత్‌లో ఉత్పత్తులను పెంచుతుండడమే దీనికి కారణమని పేర్కొంది.

బ్లూమ్‌బెర్గ్ ప్రకారం.. యాపిల్ ప్రపంచవ్యాప్తంగా ఏటా గరిష్ఠంగా 230 మిలియన్ల (23 కోట్ల) ఐఫోన్‌లను ఉత్పత్తి చేస్తుంది. 2024లో ఆ సంస్థ 36 మిలియన్ల ఐఫోన్‌లను భారత్‌లో అసెంబుల్ చేయగా.. గతేడాది ఆ సంఖ్య 55 మిలియన్లకు (5.5 కోట్లు) పెరిగింది. భవిష్యత్తులో ఐఫోన్ల తయారీలో భారత్ వాటా మరింత వేగంగా పెరిగే అవకాశం ఉంది. దేశీయ తయారీని పెంచే లక్ష్యంతో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం సాయంతో యాపిల్ ఇటీవలి సంవత్సరాల్లో భారత్‌లో తన విస్తరణను వేగవంతం చేసింది. అధిక లాజిస్టిక్స్ ఖర్చులు, ఇతర నిర్మాణాత్మక సవాళ్లను భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు ఆ సంస్థకు సహాయపడుతున్నాయి. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి సబ్సిడీలు మార్చి 31తో ముగియనున్నందున ఎగుమతులను పెంచడానికి నూతన ప్రోత్సాహకాలపై యాపిల్ సంస్థ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## 9200 mAh బ్యాటరీతో షావోమీ కొత్త ప్యాడ్ 8



చైనాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ షావోమీ దేశీయ మార్కెట్‌లోకి కొత్త ప్యాడ్‌ను లాంచ్ చేసింది. 9200పొూష్ట్ర బిగ్ బ్యాటరీతో ప్యాడ్ 8 (శఱుశీఎఆ 8)ను విడుదల చేసింది. 11.2 అంగుళాల 3.2ఖ ఎల్‌సీడీ డిస్‌ప్లే అమర్చారు. 144ఎఓ రిఫ్రెష్ రేట్‌తో పనిచేస్తుంది. 800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. డాల్బీ డిస్‌ప్లే విజన్, హెచ్‌డీఆర్10, డీసీఐ-పీ3కు సపోర్టు చేస్తుంది. గ్రాఫైట్ గ్రే, టైటానియం బ్లూ రంగుల్లో లభిస్తుంది. 45ఔ టర్బో ఛార్జింగ్‌తో వస్తోంది. షావోమీ ఫోకస్ పెన్ ప్రో, కీబోర్డును అనుసంధానం చేసుకునే వెసులుబాటుతో ఈ ప్యాడ్‌ను తీసుకురావడం విశేషం. షావోమీ ప్యాడ్ 8కు వెనకవైపు 13వీూ ప్రధాన కెమెరా, 8వీూ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 4 ప్రాసెసర్ అమర్చారు. ఆండ్రాయిడ్ 16తో కూడిన హైపర్ ఓఎస్3తో పనిచేస్తుంది. దీని బరువు 485 గ్రాములు. ఈ ప్యాడ్ 5.75ఎఎ థిక్‌నెస్ కలిగిఉంది. మెటల్ బాడీ, మెటల్ ఫ్రేమ్‌ను ఇచ్చారు. సైడ్ ఫింగర్ ప్రింట్ మౌంట్ అమర్చారు. 6.0 బ్లూటూత్ వెర్షన్‌తో పనిచేస్తుంది. ఇక ధర విషయానికొస్తే.. ఈ ప్యాడ్‌ను మూడు వేరియంట్లలో తీసుకొచ్చారు. 8జీబీ ం128 జీబీ ధర రూ.33,999, 12+దీ ం 256+దీ ధర రూ.35,999గా నిర్ణయించారు. దీంతో 12+దీ ం 256+దీ స్టోరేజీతో నానో టెక్చ్సర్ డిస్‌ప్లే వేరియంట్ ధరను రూ.38,999గా కంపెనీ నిర్ణయించింది. దీంతోపాటు క్రియేటర్ ఎడిషన్‌ను తీసుకొచ్చింది. దీని ప్రారంభ ధరను ?41,999గా నిర్ణయించింది. ఇదే మోడల్ నానో టెక్చ్సర్ డిస్‌ప్లే ధరను రూ.43,999గా పేర్కొంది. మార్చి17 నుంచి అమెజాన్, షావోమీ వెబ్‌పోర్టల్‌లో విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఎస్‌బీఐ బ్యాంకు కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.3 వేల వరకు డిస్కౌంట్ లభిస్తుంది. మార్చి 17 నుంచి 31వ తేదీల మధ్య కొనుగోలు చేసేవారికి ఏడాది పాటు అదనపు వారెంటీ ఇస్తామని కంపెనీ పేర్కొంది. ప్యాడ్ 8తో పాటు కవర్ కూడా కొనుగోలు చేయాలంటే రూ.1499 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాడ్8 కీబోర్డు ధర రూ.4,999, షావోమీ ఫోకస్ పెన్ ప్రో ధరను రూ.5,999గా నిర్ణయించారు. ప్యాడ్ 8 ఫోకస్ కీబోర్డు ధరను రూ.8,999గా కంపెనీ పేర్కొంది. ఈ యాక్సెసరీలు సైతం మార్చి 17 నుంచి లభ్యమవుతాయి.

# ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన !



న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్‌పై రాబోయే రోజుల్లో అభిశంసనా తీర్మానాన్ని ఇండియా బ్లాక్ పార్టీలు ప్రవేశపెట్టే అవకాశం వుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన పార్లమెంట్‌లో ఆయన కార్యాలయంలో జరిగిన ఇండియా బ్లాక్ సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ నేత శతాబ్ది రారు ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సంబంధిత శ్రేణులు తెలిపాయి. జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు తదుపరి చర్య తీసుకోవడం ప్రతిపక్షాలకు కీలకమని రారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ సూచనతో ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఏకీభవించారని ఆ వర్గాలు తెలిపాయి. తీర్మానాన్ని తృణమూల్ కాంగ్రెస్ ప్రతిపాదించనుండగా, తీర్మానం రూపకల్పనపై ప్రతిపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో ఏ సభలో తీర్మానాన్ని ప్రతిపాదించాలని యోచిస్తున్నారు. ఏ సభలో ప్రవేశపెట్టాలన్న అవసరమైన సంఖ్యాబలం తమకు వుందని సీనియర్ ప్రతిపక్ష నేత ఒకరు తెలిపారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ సందర్భంగా లక్షలాదిగా ఓటర్ల పేర్లను తొలగించడంపై అధికార, ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నారు.

తొలగింపు క్రమం ఇలా...

రాజ్యాంగంలోని 324(5) అధికరణ ప్రకారం, సుప్రీం కోర్టు జడ్జి మాదిరిగానే పార్లమెంటరీ అభిశంసనా తీర్మానం ద్వారా సిఇసిని తొలగించవచ్చు. మూడింట రెండు వంతుల మంది సభ్యులు మద్దతివ్వాల్సి వుంటుంది. రాజ్యసభలో అయితే 50మంది సభ్యులు సంతకాలు చేయాలి, అదే లోకసభలో అయితే 100మంది సభ్యులు సంతకాలు చేయాలి. ఎందుకు తొలగించాలని కోరు తున్నారో ఆ కారణాలను ఆ తీర్మానంలో ప్రత్యే కంగా పేర్కొనాలి. తీర్మానాన్ని ప్రతిపాదించిన తర్వాత, సంబంధిత సభాధ్యక్షుడు ఆ ఆరోపణలపై దర్యాప్తునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాల్సి వుంటుంది. సిఇసిపై వచ్చిన ఆరోపణలు సరైనవేనని కమిటీ నిర్ధారించినట్లైతే ఆ కమిటీ నివేదికపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఆ తర్వాత ఉభయ సభల్లో తీర్మానం మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోద ముద్ర పొందాలి. ఉభయ సభలు ఆమోదించిన తర్వాత తొలగింపునకు తుది ఉత్తర్వులను రాష్ట్రపతి జారీ చేస్తారు.

## బల్క్ మెసేజ్‌లపై దాఖలైన
# పిటిషన్‌లను కొట్టివేసిన కేరళ హైకోర్టు




తిరువనంతపురం : పినరయి విజయన్ ప్రభుత్వ 'విజయాలను' హైలెట్ చేస్తూ .. ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరులకు పంపుతున్న స్వచ్ఛంద, బల్క్ మెసేజ్‌లపై దాఖలైన పిటిషన్‌లను కేరళ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. విచారణలో భాగంగా.. ఈ అంశం పరిష్కారమయ్యేంత వరకు అటువంటి మెసేజ్‌లను ప్రసారం చేయబోమని ప్రభుత్వం చేసిన హామీని పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. ఈ సందేశాలను (కరువుభత్యం, ఇంటి అద్దెభత్యానికి సంబంధించినవి) 'రాజకీయ ప్రచారం'గా పరిగణించలేమని పేర్కొంది. ఉద్యోగులకు సంబంధిత విషయాలను తెలిపే ఒక మార్గంగా వాటిని పరిగణించవచ్చని వెల్లడించింది. జనరల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగానికి చెందిన ఉద్యోగి మరియు మలప్పురంలోని ఒక కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఈ పిటిషన్లను దాఖలు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్య మంత్రి కార్యాలయం ప్రభుత్వ ఉద్యోగులు, జడ్జీలు మరియు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వ్యక్తిగత డేటాను అనధికారింగా వినియోగించుకుని పెద్ద సంఖ్యలో మెసేజ్‌లను పంపుతోందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు.

## సుప్రీంకోర్టుకి క్షమాపణలు తెలిపిన
# ఎన్‌సిఇఆర్‌టి



న్యూఢిల్లీ : 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి)' మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.

ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. "ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ మరియు సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయం కి బేషరతుగా మరియు తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహరించబడింది. అందుబాటులో లేదు" పేర్కొంది. "ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం" అని పేర్కొంది. "విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉంది" అని పేర్కొంది.

# 25 రోజుల తర్వాతే గ్యాస్ బుకింగ్



న్యూఢిల్లీ : 25 రోజుల తరువాతే గ్యాస్ రీ ఫిల్ బుకింగ్ చేసుకోవాలని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతతో సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచుతున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకూ 21 రోజుల తరువాత రీఫిల్ బుక్ చేసుకోవచ్చుననే నిబంధన ఉంది. ఆ నిబంధనను కేంద్రం సవరించింది. రీ ఫిల్ బుకింగ్ గడువును 25 రోజులకు పొడిగించడం ద్వారా ప్రభుత్వం బుకింగ్‌లను నియంత్రిస్తోంది. పూర్తిస్థాయిలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతోన్న కేంద్రం మరోవైపు బుకింగ్ సమయాన్ని అమాంతం పెంచడం గృహ వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 55 రోజులకోసారి బుక్ చేసుకునేవారు సైతం ప్రస్తుత పరిస్థితుల్లో 15 రోజులకే బుక్ చేస్తున్నారని, అందువల్లే గడువు పెంచుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.114.5 భారం వేసిన సంగతి తెలిసిందే. గ్యాస్ కొరత, ధరల పెంపు నేపథ్యంలో కమర్షియల్ గ్యాస్ వినియోగించే హోటళ్లు, రెస్టారెంట్లు ధరలను మరింత పెంచే అవకాశముందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

## యుద్ధం ఎఫెక్ట్..
# చార్టర్డ్ విమానాలకు ఫుల్ గిరాకీ



ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఆ ప్రాంతం నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ పరిణామాలతో మన దేశంలో చార్టర్డ్ విమానాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. దీంతో ఈ విమానాల ధరలకూ రెక్కలొచ్చాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. విమాన సర్వీసులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో పశ్చిమాసియాదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులు స్వదేశానికి వచ్చేందుకు ప్రైవేట్ జెట్లను బుక్ చేసుకుంటున్నారు. దీంతో సాధారణ రోజులతో పోలిస్తే ప్రస్తుతం వీటికి డిమాండ్ 50శాతం పెరిగిందని క్లౌడ్ రన్నర్ ఏవియేషన్ సీఈఓ సంజీవ్ సేథీ తెలిపారు. ఫలితంగా ఈ విమానాల ధరలు కూడా పెరిగాయన్నారు. దుబాయ్ నుంచి భారత్‌కు ప్రైవేటు జెట్ ధర 70వేల డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెరిగిందని వెల్లడించారు. సాధారణంగా చార్టర్డ్ విమానాల కోసం తమకు నెలకు 5-7 ఎంక్వైరీలు వచ్చేవని, కానీ ఇప్పుడు గత వారం రోజుల్లో 70 మందికి పైగా తమను సంప్రదించినట్లు ఆటమ్ ఏవియేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తెలిపింది. మామూలు సమయాల్లో తమ కంపెనీలో 13 సీటర్ల ప్రైవేట్ జెట్ ధర 60వేల డాలర్లు ఉండగా.. ప్రస్తుతం లక్ష డాలర్లకు చేరిందని పేర్కొంది. కాగా.. చార్టర్డ్ విమానాల సర్వీసులను నడిపేందుకు ఆపరేటర్లు ఆయా ప్రభుత్వాల నుంచి కొన్ని ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇదిలాఉండగా.. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వేలాది మంది భారతీయులు ఆయా దేశాల్లో చిక్కుకుపోయారు. వారిని తరలించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఇండిగో, ఎయిరిండియా వంటి విమానయాన సంస్థలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నాయి.

## డ్రోన్ల తయారీ సంస్థలో
# ట్రంప్ కుటుంబం పెట్టుబడులు




వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుటుంబం ఆయుధ తయారీపై దృష్టిపెట్టింది. పవరస్ అనే ప్రముఖ డ్రోన్ తయారీ కంపెనీ)లో పెట్టుబడులు పెట్టింది. ట్రంప్ కుమారులు ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్ ఈ సంస్థలో ప్రధాన వాటా దారులుగా చేరారు. పవరస్ అనే డ్రోన్ తయారీ కంపెనీ ఇటీవల ఫ్లోరిడాలో గోల్ఫ్ కోర్సులను నిర్వహించే 'అరియాస్ గ్రీన్‌వే హోల్డింగ్స్' సంస్థలో విలీనం అయ్యింది. కొత్త సంస్థ పేరు కూడా పవరస్‌గా కొన సాగుతోంది. ఈ కంపెనీ ప్రమాదకరమైన వాతావరణా ల్లోనూ మిలి టరీ, పౌర అవసరాలకు ఉపయోగపడే డ్రోన్‌లను తయారు చేస్తోంది. ట్రంప్ జూనియర్ గతంలో 'అన్‌యూజువల్ మెషిన్స్' అనే డ్రోన్ తయారీ స్టార్టప్‌లో పెట్టుబడులు పెట్టారు. అమెరికా ఇరాన్‌తో యుద్ధాన్ని కొనసాగిస్తోన్న సమయంలో ట్రంప్ కుటుంబం డ్రోన్ తయారీ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# యుద్ధంపై పార్లమెంటులో చర్చకు కేంద్రం 'నో'

- అమెరికాకు లొంగిపోయారంటూ ప్రతిపక్షాల ఆగ్రహం
- వాడీవేడిగా బడ్జెట్ సమావేశాలు




న్యూఢిల్లీ : ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్‌ల యుద్ధం, ఇరాన్ ప్రతిదాడులు, గల్ఫ్‌లో భారతీయుల పరిస్థితి, దేశంలో ఇంధన సంక్షోభం, ధరల పెరుగుదల తదితర అంశాలపై చర్చకు కేంద్రం నిరాకరించడం పట్ల పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వం.. అమెరికా, ఇజ్రాయిల్‌కు లొంగిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశాయి. రెండోదశ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా వివాదాలకు సంబంధించిన అంశాలపై చర్చకు అనుమతి ఇవ్వని కేంద్రప్రభుత్వ వైఖరిపై పార్లమెంటులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చర్చకు అనుమతి ఇవ్వకుండా విదేశాంగ మంత్రి ప్రకటనతో ఈ అంశాన్ని ముగించాలన్న ప్రభుత్వ వైఖరిపై ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేశాయి. 'దేశం తీవ్రమైన ఇంధన సంక్షోభం, ధరల పెరుగుదల దిశగా పయనిస్తోంది. లక్షలాది మంది భారతీయులు గల్ఫ్ దేశాలు, ఇరాన్‌లో చిక్కుకుపోయారు. ఈ అంశాలపై వివరణాత్మక చర్చ జరపకపోవడం పట్ల మోడీ ప్రభుత్వం వైఖరి ఆమోదయోగ్యం కాదు' అని ప్రతిపక్ష పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. లోక్‌సభ సోమవారం ప్రారంభం కాగానే గల్ఫ్ యుద్ధం, చమురు ధరలు, భారతీయుల తరలింపు వంటి అంశాలను ప్రతిపక్షం లేవనెత్తింది. దీనిపై సభలో ప్రతిపక్ష సభ్యులు భారీ ఎత్తున నినాదాలు హోరెత్తించారు. ఇరాన్ యుద్ధంపై, పెరుగుతోన్న చమురు ధరలపై చర్చించాలని, అలాగే ఇరాన్ సహా గల్ఫ్‌లో చిక్కుకున్న భారతీయుల్ని రక్షించాలని కోరుతూ సభలో డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్‌నకు మోడీ లొంగిపోయారని విమర్శించారు. ఈ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి ప్రభుత్వం అంగీకరించలేదు. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు హోరెత్తించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో పలుమార్లు సభ వాయిదా పడింది. చివరకు మధ్యాహ్నం మూడు గంటలకు సభను వాయిదా వేశారు. అనంతరం సభ మంగళవారానికి వాయిదా వేశారు. ఆ తర్వాత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌పై యుద్ధం మన దేశంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతుందని, ఇప్పటికే స్టాక్ మార్కెట్లు నష్టపోతున్నాయని అన్నారు. చమురు ధరలు కూడా పెరుగుతున్నాయని, ఇవన్నీ ప్రజా సమస్యలే అని రాహుల్ పేర్కొన్నారు. ప్రతిపక్షాల ఆందోళన కారణంగా సోమవారం స్పీకరు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. పశ్చిమాసియా ప్రాంతంలోని పరిస్థితిపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఉభయ సభల్లోనూ ప్రకటన చేశారు. మరోవైపు పార్లమెంటు ముఖద్వారం వద్ద కూడా ప్రతిపక్షాలు బ్యానర్లు ఎగురవేశారు. 'గల్ఫ్ కాలిపోతోంది, చమురు ధరలు పెరుగుతున్నాయి, భారతీయులు చిక్కుకుపోయారు' అని బ్యానర్‌లో రాసి ఉంది. బడ్జెట్ సమావేశాల మొదటి దశలో నిరసన తెలిపినందుకు సస్పెండ్ అయిన ఎంపిలు కూడా పార్లమెంటు వెలుపల నిరసనలో పాల్గొన్నారు.

## అఫ్గాన్‌పై వైమానిక దాడులు అన్యాయం
## ఐరాసలో భారత్



పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య సరిహద్దు ఘర్షణలు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో అఫ్గాన్‌పై ఇటీవల జరిగిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో భారత ప్రతినిధి పర్వతనేని హరీష్ పేర్కొన్నారు. 'సరిహద్దుల్లో జరిగే హింస కారణంగా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మానవతా వాదం, అంతర్జాతీయ చట్టాలను బాధ్యతాయుతంగా పాటించాలి. పౌరుల రక్షణకు చర్యలు చేపట్టాలనే సెక్రటరీ జనరల్ పిలుపునకు మా మద్దతును పునరుద్ఘాటిస్తున్నాం' అని హరీష్ అన్నారు. ఈ సందర్భంగా అఫ్గాన్ ్భాగంపై ఇటీవల జరిగిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇవి అంతర్జాతీయ చట్టాలతో పాటు ఆ దేశ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. ఇక, ఇరుదేశాలు సంయమనం పాటించాలని పలు దేశాలు పిలుపునిచ్చినప్పటికీ.. పాక్- అఫ్గాన్ మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన సరిహద్దు ఆపరేషన్‌లో అనేకమంది శత్రు సైనికులను హతమార్చామని ఇరువర్గాలు ప్రకటించాయి. . ఈ ఘటనలో ఒకరు మరణించగా.. 18 మంది గాయపడ్డారు.

## ఇరాన్‌పై యుద్ధం..
# 48 గంటల్లో ఆయుధాల ఖర్చు రూ.51వేల కోట్లు



గడిచిన పది రోజులుగా ఇరాన్‌పై అమెరికా భీకర స్థాయిలో దాడులు చేస్తోంది. ఇందు కోసం అత్యాధునిక ఆయుధాలను వాడుతోంది. ఇలా యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే 5.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.51వేల కోట్లు) విలువైన ఆయుధ సామగ్రిని అమెరికా వినియోగించినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనం వెల్లడించింది. సైనికులు, యుద్ధవిమానాలు లేదా నౌకా దళాలను మోహరించేందుకు అయిన ఖర్చు దీనికి అదనమని పేర్కొంది. ఇరాన్‌పై ఫిబ్రవరి 28న యుద్ధం మొదలు పెట్టిన అమెరికా.. గగనతల రక్షణ వ్యవస్థలు, టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులు సహా వందలాది అత్యాధునిక ఆయుధాలను ఉపయోగిస్తోంది. ఈ క్రమంలో ఆయుధాల వినియోగంపై ఇటీవల ఓ అంచనాల నివేదిక అమెరికా చట్టసభ ముందుకు వచ్చింది. ఏయే ఆయుధ సామగ్రిని ఎంత మొత్తంలో వినియోగించిందనే వివరాలు బయటకు తెలియనప్పటికీ.. తొలి రెండు రోజుల్లోనే ఉపయోగించిన ఆయుధ సామగ్రి విలువ రూ. 5.6 బిలియన్ డాలర్లు ఉంటుందని కొందరు అధికారులు అంచనా వేశారు. మరోవైపు, పశ్చిమాసియాలో సైనిక ఆపరేషన్లను పర్యవేక్షించే అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం.. ఇప్పటివరకు 5వేల లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలుస్తోంది.

నాటి టెహ్రాన్ సీక్రెట్ రైడ్‌తో.. నేటి యుద్ధానికి బీజం..! ఇలా ఖరీదైన ఆయుధాలను భారీ సంఖ్యలో వినియోగించడంపై కొందరు చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి వాదనను వైట్‌హౌస్ వర్గాలు తోసిపుచ్చాయి. అధ్యక్షుడు నిర్ణయాలను అమలుచేసేందుకు రక్షణశాఖ సిద్ధంగా ఉందని పెంటగాన్ చీఫ్ అధికార ప్రతినిధి తెలిపారు.

మరోవైపు, ఇరాన్‌లో దాడులను కొనసాగించేందుకు అవసరమైన అనుబంధ బడ్జెట్‌ను కాంగ్రెస్‌కు పంపించే యోచనలో ట్రంప్ యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ బడ్జెట్ ప్రతిపాదనపై డెమొక్రాట్‌ల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## 15 ఏళ్లుగా పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్

గత 15 సంవత్సరాలు పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్ చెబుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు హరియాణాకు చెందిన ఓ మహిళ. ఇందుకోసం ఆమె ఏకంగా ఉపాధ్యాయురాలి ఉద్యోగానికి స్వస్తి పలికారు. తన ఇంటినే విద్యా మందిరంగా మార్చి ప్రతిరోజు సాయంత్రం వేళ ఉచితంగా 3 నుంచి 10వ తరగతి పిల్లలకు ట్యూషన్ చెబుతున్నారు. కురుక్షేత్రకు చెందిన మన్‌దీప్ అరోరా సంపన్న కుటుంబానికి చెందిన మహిళ. ఆమె దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేశారు. అయితే పేద విద్యార్థులకు చదువు చెప్పేందుకు ఆమె టీచర్ ఉద్యోగాన్ని వదిలేశారు. చాలా ఏళ్లు తాను పేద విద్యార్థులకు ఫ్లైఓవర్ కింద పాఠాలు చెప్పానని మన్‌దీప్ అరోరా తెలిపారు. అక్కడ స్థలం పరిమితంగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత తన సొంత ఇంట్లోనే ట్యూషన్‌ను ఆరంభించారు. ఇప్పటివరకు సుమారు 200 మంది పిల్లలకు ఆమె ఉచిత విద్యను అందించారు. ట్యూషన్ విషయంలో అరోరాకు బీఈడీ పూర్తి చేసిన శ్రుతి అండగా నిలుస్తున్నారు.

# "విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతంలో నీటి రంగంలో మూలధన పెట్టుబడి ప్రణాళికపై విశాఖలో ఉన్నత స్థాయి వర్క్‌షాప్ నిర్వహించిన జీవీఎంసీ కమిషనర్."









– వర్క్ షాప్‌లో పాల్గొన్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి మరియు విశాఖ ఎకనామిక్ రీజియన్ సీఈఓ డా. ఎన్.యువరాజ్, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండుకర్. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కిషోర్ (నీతి ఆయోగ్), విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి.

– వర్క్ షాప్ లో వాటర్ సెక్యూరిటీ ప్లాన్ పై పలు అంశాలను వివరించిన వరల్డ్ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగపూర్ వాటర్ సెంటర్ మరియు PUB కన్సల్టెంట్స్ (సింగపూర్) సంస్థల ప్రతినిధులు.




**విశాఖపట్నం, మార్చి 10 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్గదర్శకత్వంలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతంలో నీటి రంగంలో మూలధన పెట్టుబడి ప్రణాళిక పై ఒక కీలక వర్క్ షాప్‌ను మంగళవారం విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్‌లో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి మరియు విశాఖ ఎకనామిక్ రీజియన్ సీఈఓ డా. ఎన్. యువరాజ్, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ .సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ఎన్. హరేంధిర ప్రసాద్ లతో కలసి నిర్వహించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి మరియు విశాఖ ఎకనామిక్ రీజియన్‌సీఈఓ డా. ఎన్.యువరాజ్ (ఐఏఎస్) ముఖ్య అతిథిగా హాజరైన ఈ వర్క్‌షాప్‌లో అంతర్జాతీయ నిపుణులు, అభివృద్ధి భాగస్వాములు మరియు జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొని, విశాఖపట్నం ప్రాంతానికి దీర్ఘకాలిక నీటి భద్రత కోసం వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికపై చర్చించారన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, వరల్డ్ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ విక్టోరియా హిల్డా రిక్ బై డెల్మన్స్ ,సింగపూర్ వాటర్ సెంటర్ జీన్ మార్టిన్ బ్రాల్ట్,ఢాఖదీ కన్సల్టెంట్స్ (సింగపూర్) జూ చై యంగ్, యూరోపియన్ డెలిగేషన్ టు ఇండియా , భూటాన్ యొక్క డెల్ ఫైన్ బ్రిస్సోన్, సిడ్నీ యూనివర్సిటీ పియర్,ముఖ్ బేర్ లు పాల్గొనగా ఆయా సంస్థల సహకారంతో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, సీనియర్ విధాన నిర్ణేతలు, పట్టణ నీటి నిర్వహణ నిపుణులు, సాంకేతిక నిపుణులు పాల్గొని పట్టణ నీటి వ్యవస్థలో సమగ్ర ప్రణాళిక, విధాన సమన్వయం మరియు డేటా ఆధారిత పెట్టుబడి వ్యూహాలపై చర్చలు జరిపారన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. సురేష్ కుమార్ (ఐఏఎస్) వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ, నీటి రంగంలో సమగ్ర మూలధన పెట్టుబడి ప్రణాళికను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి విధాన సహాయం, సంస్థాగత బలోపేతం మరియు ఆర్థిక మద్దతు అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన క్రింది అంశాలను ప్రస్తావించారు:

మున్సిపల్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు, వియబిలిటీ గ్యాప్ ఫండింగ్, పనితీరు ఆధారిత ఒప్పందాలు వంటి వినూత్న ఆర్థిక వనరుల అన్వేషణ. లి విశాఖపట్నం నగరానికి సార్వభౌమ హామీలు లేకుండానే గ్లోబల్ పెట్టుబడులను సమీకరించడంలో IFC సాధించిన విజయాన్ని మరింతగా వినియోగించడం.

GVMC, IFC, SWC మరియు PUB కన్సల్టెంట్స్ సంస్థల సహకారంతో సమగ్ర వ్యూహాలను రూపొందించడం.

ప్రాజెక్టు నిర్వహణ, నిర్వహణ మరియు నిర్వహణ సామర్థ్యాల పెంపు, ఆదాయ వనరుల మెరుగుదల కోసం జీవీఎంసీలో సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించడం.

సమగ్ర పట్టణ నీటి నిర్వహణలో విశాఖపట్నాన్ని దేశానికి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడం.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నీరు కేవలం ఒక పౌర సేవ మాత్రమే కాదు – విశాఖపట్నం మరియు మొత్తం విశాఖ ఎకనామిక్ రీజియన్ ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన పునాది. ఐటీ పార్కులు, పరిశ్రమలు, గృహ నిర్మాణాలు, పర్యాటక రంగ అభివృద్ధి అన్నీ స్థిరమైన నీటి సరఫరాపైనే ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ స్థాయి సంస్థలతో భాగస్వామ్యంతో భారత నగరాలు నీటి భద్రతను ఎలా సాధించవచ్చో విశాఖపట్నం ఒక ఆదర్శంగా నిలవాలి." అని తెలిపారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి మరియు విశాఖ ఎకనామిక్ రీజియన్ సీఈఓ డా. ఎన్. యువరాజ్ మాట్లాడుతూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక మరియు పట్టణ కేంద్రంగా మారుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి భద్రత పై సమగ్ర ప్రణాళిక అవసరం ఎంతో కీలకమని తెలిపారు. విశాఖపట్నం నగరానికి దీర్ఘకాలిక నీటి భద్రతను కల్పించేందుకు జీవీఎంసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ ఎంతో ప్రాముఖ్యత కలిగినదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అంతర్జాతీయ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ విధానాలను అవలంబించి నగరానికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన నీటి నిర్వహణ ప్రణాళిక రూపొందించవచ్చని తెలిపారన్నారు. మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ & డైరెక్టర్ డా. పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక నీటి వనరుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది అని తెలిపారు. అంతర్జాతీయ భాగస్వామ్య సంస్థలు అయిన IFC, సింగపూర్ వాటర్ సెంటర్, PUB సింగపూర్, ISF ఆస్ట్రేలియా సహకారంతో రూపొందిస్తున్న విశాఖపట్నం వాటర్ సెక్యూరిటీ ప్లాన్ నగరానికి భవిష్యత్తులో నీటి అవసరాలను సమర్థంగా నిర్వహించడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. నీటి వనరులు, సరఫరా వ్యవస్థలు, నీటి సంరక్షణ, పునర్వినియోగం, భవిష్యత్ అవసరాల అంచనా వంటి అంశాలను సమగ్రంగా పరిగణలోకి తీసుకొని ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ముఖ్య పెట్టుబడి అవసరాలు, విభాగాల మధ్య సమన్వయం, దీర్ఘకాలిక ప్రణాళికలు స్పష్టంగా రూపొందుతాయని తెలిపారు. విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖపట్నం నగరంలో నీటి భద్రత ఎంతో ముఖ్యమైన అంశమనని, పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక అభివృద్ధి మరియు పట్టణీకరణ నేపథ్యంలో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయడం అత్యంత అవసరం అన్నారు.ఈరోజు నిర్వహిస్తున్న "క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ప్లానింగ్ ఫర్ ది వాటర్ సెక్టర్ ఇన్ విశాఖపట్నం" వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు మరియు నిపుణులు విశాఖలో ఒకే వేదిక పై కలిసి నీటి రంగంలో భవిష్యత్ పెట్టుబడులు, సేవల విస్తరణ, మరియు సుస్థిర నీటి నిర్వహణపై చర్చించటం అభినందనీయమన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ నీటి వనరులను సంరక్షించడం, సమర్థవంతంగా వినియోగించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలు, సంస్థలు మరియు అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాధ్యమవుతుంది. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, నీటి వినియోగంలో మితవ్యయం మరియు సమగ్ర ప్రణాళికల ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చునన్నారు. విశాఖపట్నం నగరం ఎప్పటికప్పుడు సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందంజలో ఉందని సమగ్ర వాటర్ సెక్యూరిటీ ప్లాన్ రూపకల్పన మరియు అమలు ద్వారా నగరానికి అవసరమైన నీటి వనరులను పరిరక్షించడంతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన నీటి సరఫరాను అందించగలుగుతామన్నారు.

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతానికి దీర్ఘకాలిక నీటి భద్రతను సాధించేందుకు జీవీఎంసీ కట్టుబడి ఉందని తెలిపారు. విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రం కావడంతో భవిష్యత్‌లో నీటి అవసరం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. నగరానికి అవసరమైన ప్రస్తుత నీటి వనరులు, భవిష్యత్ అవసరాలు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలను శాస్త్రీయంగా అంచనా వేసే లక్ష్యంతో ఈ వాటర్ సెక్యూరిటీ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రణాళిక రూపకల్పనలో ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగపూర్ వాటర్ సెంటర్, పబ్ సింగపూర్, ఐఎస్ఎఫ్ ఆస్ట్రేలియా వంటి అంతర్జాతీయ సంస్థల సహకారం అందుతున్నదని చెప్పారు. నీటి సంరక్షణ, మలిన జలాల పునర్వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ, సమర్థవంతమైన నీటి పంపిణీ వ్యవస్థ వంటి అంశాలపై సమగ్ర నీటి నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డేటా ఆధారిత ప్రణాళికల ద్వారా నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం మరియు నీటి నష్టాలను తగ్గించడం లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో విశాఖపట్నాన్ని నీటి భద్రత కలిగిన, స్థిరమైన నగరంగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ విభాగాలు, పరిశ్రమలు, నిపుణులు మరియు ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర నీటి భద్రత రోడ్ మ్యాప్ సిద్ధం చేయనున్నామని అన్నారు. విశాఖపట్నం వాటర్ సెక్యూరిటీ ప్రణాళిక దేశంలోని ఇతర నగరాలకు కూడా మాదిరిగా నిలిచే నమూనా ప్రణాళికగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి దిశగా వేగంగా ఎదుగుతున్న విశాఖపట్నం – పెరుగుతున్న నీటి అవసరాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రధాన అభివృద్ధి కేంద్రాలలో ఒకటిగా గుర్తించారు. అమరావతి, తిరుపతి నగరాలతో పాటు విశాఖపట్నం అభివృద్ధి చెందుతున్న ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. ప్రపంచ స్థాయి పోర్ట్ ఆధారిత అభివృద్ధి, తదుపరి తరం ఐటీ రంగం, ఫార్మా, ఆరోగ్య సేవలు, పర్యాటకం, ప్రణాళికాబద్ధ పట్టణ అభివృద్ధి మరియు ఆధునిక మౌలిక సదుపాయాలు వంటి ఏడు ప్రధాన అభివృద్ధి స్తంభాలు విశాఖ అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ స్థిరమైన నీటి సరఫరాపైనే ఆధారపడి ఉన్నాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, ఫార్మా సిటీ, ఐటీ ప్రత్యేక ఆర్థిక మండలాలు మరియు సుమారు 7.5 లక్షల కొత్త గృహ నిర్మాణాలు వంటి భారీ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటి వనరులపై వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక అత్యవసరంగా మారింది. ప్రస్తుతం విశాఖపట్నం నగరానికి సుమారు 400 మిలియన్ లీటర్లు ప్రతిరోజు (మీణ) నీటి అవసరం ఉండగా, 2040 నాటికి ఈ అవసరం దాదాపు 726 మీణకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

**సమగ్ర ప్రణాళిక – సింగపూర్ విజయవంతమైన నమూనా:**

ప్రాజెక్టు ఆధారిత పెట్టుబడులకంటే సమగ్ర పట్టణ నీటి నిర్వహణ వ్యవస్థను అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ వర్క్‌షాప్‌లో నిపుణులు ప్రస్తావించారు. నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ, పునర్వినియోగం, రీసైక్లింగ్ మరియు వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలను సమగ్రంగా పరిగణించాల్సిన అవసరాన్ని వివరించారు. సింగపూర్ అమలు చేస్తున్న "ఫోర్ నేషనల్ టాప్స్" వ్యూహాన్ని విజయవంతమైన నమూనాగా చర్చించారు. ఇందులో స్థానిక వర్షపు నీటి వనరులు, దిగుమతి నీరు, శుద్ధి చేసిన మురుగు నీటి పునర్వినియోగం, సముద్ర జలాన్ని ఉప్పుతీసే ప్రక్రియ వంటి నాలుగు ప్రధాన నీటి వనరులను వినియోగించడం జరుగుతోంది. నీటి వనరుల విభిన్నీకరణ, శుద్ధి చేసిన మురుగు నీటి పునర్వినియోగం, నాన్-రెవెన్యూ వాటర్ తగ్గింపు, నగరానికి సమగ్ర నీటి సమతుల్య ప్రణాళిక, వాతావరణ మార్పులకు అనుగుణమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక వంటి అంశాలు వర్క్‌షాప్‌లో ప్రధానంగా చర్చించబడ్డాయి. అనంతరం అందరూ కలిసి జీవీఎంసీ రూపొందించిన క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ప్లానింగ్ ఫర్ ది వాటర్ సెక్టార్ ఇన్ విశాఖపట్నం ఫ్లేయర్ ను ఆవిష్కరించారు. ఈ వర్క్‌షాప్‌లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, నర్సీపట్నం కమిషనర్లు, అధికారులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, డివి రమణమూర్తి, ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ ఏడు కొండలు, ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్, విస్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఎంబిఎ విద్యార్థుల వియత్నాం సందర్శన








**సాగర్‌నగర్, మార్చి 10 (నేటి మనదేశమ్):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఎంబిఎ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అంతర్జాతీయ వ్యాపార పద్ధతులు, విభిన్న సంస్కృతులు, అంతర్జాతీయ విద్యా పరమైన అంశాలపై అవగాహన కలిగించడానికి కొత్తగా ప్రారంభించిన అనుభవ పూర్వక అభ్యాసం (ఎక్స్‌పీరియన్సియల్ లెర్నింగ్) కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా వివిధ ప్రాంతాలను సందర్శించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన 510 మంది విద్యార్థులు, 40 మంది అధ్యాపకులు వివిధ అంశాలపై క్షేత్రస్థాయి అధ్యయనానికి ఒరిస్సా లోని గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలను, ముంబాయిలోని నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్, ముంబై పోర్టు అధారిటీ, టెక్ మహేంద్ర వంటి సంస్థలను, వియత్నాంలోని వాన్‌లాంగ్ యూనివర్సిటీలను సందర్శించారని స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. ఒరిస్సా పర్యటన ద్వారా పంచాయితీల అభివృద్ధి, ప్రభుత్వ సక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంత అవసరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఆగ్నేయ ఆసియాలో అత్యంత వేగంగా ఎదుగుతున్న వియత్నాం ఆర్థిక వ్యవస్థ పై అవగాహనకు అక్కడి తయారీ రంగం, ఎగుమతులపై గీతం విద్యార్థులకు స్వయంగా పరిశీలించి తెలుసుకునే అవకాశం లభించిందని డీన్ తెలిపారు. ముంబై సందర్శన ద్వారా ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన, స్టాక్ మార్కెట్ మరియు ట్రేడింగ్‌లను అర్థం చేసుకునే అవకాశం లభించిందన్నారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలను మేనేజ్‌మెంట్ విద్యార్థులకు మరి కొన్ని నిర్వహిస్తామని డీన్ వెల్లడించారు.





**విశాఖపట్నం, మార్చి 10 (నేటి మనదేశమ్) :** విశాఖపట్టణం. ఎండాడలో ఏర్పాటు చేసిన కో-ఆపరేటివ్ బ్యాంకు నూతన బ్రాంచి కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాయింట్ రిజిస్ట్రార్ ఢ విశాఖపట్టణం జిల్లా సహకార అధికారిణి టి. ప్రవీణ, కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ చిట్టూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com